ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత తేవాలి


- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఆనందరావుమాదిగ డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మేడ్చల్
శుక్రవారం 11 ఆగస్టు 2017 | 20

పేదల ఇంట్లో దీపం

నిరుపేదలందరికీ సబ్సిడీపై గ్యాస్ కనెక్షన్లు | ఇక నుంచి 'దీపం' పథకం బాధ్యత తహసీల్దార్లకు.. | జాప్యాన్ని నివారించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీచేసిన సర్కార్ | జిల్లాకు కొత్తగా 15,797 కనెక్షన్లు మంజూరు | దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

నిరుపేదల ఇంట్లో దీపం వెలగనుంది. అర్హులైన పేదలకు దీపం పథకం కింద సబ్సిడీపై ఇచ్చే గ్యాస్ కనెక్షన్ల పంపిణీలో జాప్యాన్ని నివారించేందుకు కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇక నుంచి ఈ పథకం అమలు బాధ్యత తహసీల్దార్లదే. జిల్లాకు కొత్తగా 15,797 కనెక్షన్లు మంజూరు చేశారు. జిల్లాలో 90 శాతం కుటుంబాలు వంటగ్యాస్‌నే వినియోగిస్తున్నారు. పలు గ్రామీణ మండలాల్లో ఇప్పటికీ కట్టెలతోనే వంటలు చేస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో కనెక్షన్‌కు రూ.6 వేల వరకూ ఏజెన్సీలు వసూలు చేస్తున్నాయి. రోజువారీ కూలి పనులు చేసుకునే వారు అంత మొత్తం వెచ్చించి కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేయనుండడంతో పేదలకు ఆర్థిక భారం తగ్గనుంది.



వార్త 7లో...

ఉత్సాహంగా 'తీజ్'

ఆనందంతో నృత్యాలు చేసిన గిరిజన మహిళలు



5

16 నుంచి స్కూల్ గేమ్స్

మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో 2017-18 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 16 నుంచి నెల రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. వివిధ స్టేడియాల్లో 46 క్రీడాంశాల్లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. అండర్-14, 17 బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి పాలొంటారు.



8

తోళ్ల పరిశ్రమను అడ్డుకుంటాం



- కబేళాతో భూగర్భ జలాలు కలుషితం
- ప్రబలుతున్న అంటువ్యాధులు
- కలుషిత రక్తపు నీటితో చర్మ సంబంధ వ్యాధులు
- పరిశ్రమను ఏర్పాటు చేయనివ్వం
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షలు
- మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కెఎల్లార్

3

రియాక్టర్ పేలి అగ్నిప్రమాదం

- జీడిమెట్ల స్మైలెక్స్ లేబొరేటరీస్‌లో ఘటన
- ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు

3

హరితహారంలో పురోగతి సాధించాలి

- లేని పక్షంలో కఠిన చర్యలు
- రెవెన్యూ రికార్డులు పక్కాగా నిర్వహించాలి
- సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి

3

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

చదువుతోపాటు విద్యాయేతర అంశాల్లోనూ రాణించేలా కృషి

● సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వికారాబాద్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ శారదా వెంకటేశం



వికారాబాద్ అర్బన్ : జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చదువుతో పాటు విద్యాయేతర అంశాల్లో తగిన శిక్షణ ఇచ్చి ఉత్తమ భవిష్యత్తు ఉండేలా తీర్చిదిద్దుతాం. జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఎనిమిది ఉన్నాయి. అందులో నాలుగు బాలికల పాఠశాలలు ఉండగా, నాలుగు బాలుర పాఠశాలలు ఉన్నాయి. కొత్తగడి బాలికల గురుకుల పాఠశాలలో 688 మంది విద్యార్థులు ఉండగా, కోకట్ యాలాల్ మండలంలో 640, బంట్వారం పాఠశాలలో 240, మోమిన్‌పేట గురుకుల పాఠశాలలో 240 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. బాలుర గురుకుల పాఠశాలల్లో అనంతగిరిపల్లిలో 670 మంది విద్యార్థులు, పెద్దేముల్‌లో 160, పరిగిలో 640, కొడంగల్ 240 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మోమిన్‌పేట గురుకుల పాఠశాలకు ఐదున్నర ఎకరాలు, కొడంగల్ పాఠశాలకు నాలుగున్నర ఎకరాలు, పెద్దేముల్ పాఠశాలకు ఐదు ఎకరాలు, బంట్వారం పాఠశాలకు ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం మొయినాబాద్‌లో కొనసాగుతోంది. మొదటి, రెండవ సంవత్సరాల్లో విద్యా బోధన జరుగుతోంది. స్థానికంగా డిగ్రీ కళాశాలకు కావాల్సిన సరైన భవనం లేనందున డిగ్రీ కళాశాలను అక్కడ కొనసాగించాల్సి వస్తున్నది. మరో ఏడాది, రెండేళ్లల్లో ఆ డిగ్రీ కళాశాలను వికారాబాద్‌కు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం కొంపల్లి సమీపంలో ఐదు ఎకరాల స్థలాన్ని అధికారులు అప్పగించారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం. ఈ సంవత్సరం స్కూల్ యూనిఫామ్ దుస్తులు ఇంకా రాలేదు. రాగానే విద్యార్థులకు అందజేస్తాం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సలహా మేరకు విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులకు నెలలో ఆరుసార్లు మాంసాహారం అందిస్తున్నాం. నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్ అందిస్తున్నాం. ప్రతిరోజు కోడిగుడ్డు, మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నాం. పిల్లలకు సాయంత్రం స్నాక్స్‌గా బెల్లం చెక్కీలు, పకోడి, క్యారెట్ హల్వా అందజేస్తున్నాం. ఉదయం అల్పాహారం కింద పూరీ, బొండా తదితర పౌష్టికాహారం అందిస్తున్నాం. కొత్తగడిలో డ్రైనేజీ పనులు పూర్తయినప్పటికీ విద్యుత్ సంబంధమైన పనులు మిగిలిపోయాయి. అనంతగిరిపల్లిలో పనులు అలాగే ఉండిపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు తెలియజేశాం. కాంట్రాక్టర్‌ను తప్పించి మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని కోరాం. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉన్నారు. ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించిన వారు ఉన్నారు. 31న జరిగే గురుకుల ఉపాధ్యాయ పరీక్షలు పూర్తయిన తరువాత పూర్తిగా రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చే అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో అన్నిరకాల పోటీలకు విద్యార్థులను పంపిస్తున్నాం. ఈ నెల 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో సైతం మా పాఠశాలల విద్యార్థులు వారి ప్రతిభను వేడుకల్లో ప్రదర్శించబోతున్నారు. గత సంవత్సరం 10వ తరగతిలో జిల్లాలో మా పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ మార్కులు సాధించింది. మా విద్యార్థులు రాసిన ఆర్టికల్స్ పత్రికల్లో సైతం ప్రచురితమయ్యాయి. విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేలా కృషి చేస్తున్నాం.

సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో స్ఫూర్తిదాయకం

శ్రీ సత్యసాయి సేవాసమితి


● పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణాలు
● మారుమూల గిరిజన తండాల్లో నీటి ట్యాంకులు
● విద్యార్థులు, యువకుల్లో ఆధ్యాత్మిక చింతనకు కృషి
● షాద్‌నగర్ ప్రాంతంతో సత్యసాయిబాబాకు అనుబంధం

ఆధ్యాత్మికం

షాద్‌నగర్‌టౌన్: మానవ సేవయే సాయి సేవ.. అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి సేవాదళ్ సభ్యులు. సామాజిక, ఆధ్యాత్మిక సేవల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సత్యసాయి సేవాసమితి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. పలు స్వచ్ఛంద సంస్థలకు భిన్నంగా తమదైన శైలిలో ఒకరి నుంచి రూపాయి ఆశించకుండా సామాజిక సేవల కోసం స్వయంగా సేవాదళ్ సభ్యులే డబ్బులు పోగుచేసుకుని పలు మారుమూల గ్రామాలతో పాటు గిరిజన తండాల్లో శాశ్వత సేవలు అందిస్తున్నారు. విద్యార్థులు, యువకులు, మహిళల్లో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారు. చిన్నారుల్లో సైతం ఆధ్యాత్మిక చింతనను అలవర్చాలనే ఉద్దేశంతో బాలవికాస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే....

పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం కేవలం ఐదు మంది సభ్యులతో భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి ఏర్పాటైంది. అయితే మండలిలో అత్యధికంగా సభ్యులు, భక్తులు చేరడంతో భజన మండలి నుంచి సేవా సమితిగా ఎదిగింది. 15 సంవత్సరాల నుంచి ఈ సంస్థలో సుమారు 60 కుటుంబాలకు చెందిన వారు చేరారు. దీంతో సేవాసమితి అప్పటి కన్వీనర్‌గా ఉన్న అశోక్‌రెడ్డి నేతృత్వంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో ఇళ్లు లేని మూడు నిరుపేద కుటుంబాలకు శాశ్వత ప్రాతిపదికన మూడు పక్కా ఇళ్ల నిర్మాణాలు గావించి వారికి ధారాదత్తం చేశారు. సేవాదళ్ సభ్యులే స్వయంగా డబ్బులు జమ చేసి ఈ గృహాలను నిర్మించారు. ఈ గృహాల లబ్ధిదారుల్లో ఒకరు పుట్టు అంధుడు కాగా, మరో వ్యక్తి వికలాంగుడు కావడం విశేషం. మరొకరు నిండు వృద్ధుడు. అలాగే ఈ మండలంతో పాటు కొందుర్గు, ఫరూఖ్‌నగర్, కొత్తూర్ మండలాల్లోని పలు గిరిజన తండాల్లో తాగునీటి కష్టాలను చూసిన సమితి సభ్యులు మినీ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని మల్లారెడ్డి గూడ వద్ద ఓ పెద్ద బస్ షెల్టర్‌ను కూడా నిర్మించారు. అలాగే మూడు నెలలకోసారి ఏదైనా గ్రామాన్ని ఎంచుకుని ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ సేవ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, మురుగు కాలువలు, రోడ్లు, ఆలయాలను శుభ్రం చేయడం, చిన్నారులకు బాలవికాస్ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక ప్రబోధాలు బోధించడం, మూగ జీవాలకు వైద్య సేవలు అందించడం, గ్రామంలోని పలు గృహాల్లో గృహ భజనలు నిర్వహించడం చేస్తూ వస్తున్నారు.

ఇక ఆధ్యాత్మిక సేవల విషయానికి వస్తే.... ప్రతి గురువారం పట్టణంలోని పద్మావతి కాలనీలో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కులమతాలకతీతంగా దసరా, దీపావళి, ఉగాది, మహాశివరాత్రి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పర్వదినాల్లో ఉదయం నగర సంకీర్తన, సాయంత్రం భజన



కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

1956లో ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామ సమీపంలో నివాసముండే భూస్వామి నర్సింహారెడ్డి గృహానికి సత్యసాయి విచ్చేసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అక్కడ ఉన్న భవనంలో వారం రోజులు బస చేసి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు స్వయంగా నిర్వహించారని తెలిపారు. అలాగే ఇదే మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామానికి కూడా ఆయన వచ్చారని, పాలమూరు జిల్లాలోని పాలెం, జడ్చర్ల పట్టణాల్లో బస చేశారని చెప్తుంటారు. ఇదే మండలం బూర్గుల గ్రామానికి చెందిన అప్పటి హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సత్యసాయిబాబా భక్తుడు కావడం విశేషం.



నిరుపేద మహిళకు నిత్యావసర సరుకులు అందిస్తున్న సేవాదళ్ సభ్యులు (ఫైల్)



సత్యసాయిబాబా వారం రోజుల పాటు బస చేసిన గృహం ఇదే (ఇన్‌సెట్‌లో) గృహస్తులతో మాట్లాడుతున్న సత్యసాయిబాబా (ఫైల్)

సేవా తత్పరత కలిగిన వారికి సంస్థలో చోటు



సేవాతత్పరత కలిగిఉండి నిస్వార్థంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవలు అందించే యువకులు సంస్థలో చేరవచ్చు. అయితే సంస్థ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేయాల్సి ఉంటుంది. ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా పది మందికి మేలు చేసే గుణంతో ముందుకు సాగేవారిని ఆహ్వానిస్తున్నాం.

-వెంకటయ్య, సత్యసాయి సేవాసమితి కన్వీనర్

ఆధ్యాత్మికతకు నిలయం సాయిధామం

భక్తి

కీసర: మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శ్రీ సాయిధామ సాయిబాబా ఆలయం భక్తుల కోర్కెలు తీర్చుతూ కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. మండల పరిధి లోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని సాయిధామం స్వామీజీ సత్యాపందానందా స్వామిజీ ఆశీస్సులతో 30 సంవత్సరాల క్రితం తన సొంత ఖర్చుతో సాయిబాబా ఆలయం నిర్మించారు. విగ్రహ ప్రతిష్ఠ జరిగిన అనతి కాలంలోనే ఆలయం ఎంతో అభివృద్ధి సాధించింది. కాగా సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయిబాబాకు అతి ప్రీతికరమైన వారం గురువారం రోజు భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యల్లో విచ్చేసి ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహిస్తారు. సాయిబాబా కోరిన కోర్కెలు తీర్చుతుండటంతో ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా స్వామిజీ కేవలం ఆధ్మాత్మికతకే ప్రాధాన్యత ఇవ్వకుండా అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, గోశాల, గ్రంథాలయం, హోమియోపతి వైద్యశాల, ఉచిత విద్యాలయంతో పాటు పలు ధార్మిక సేవలు కొనసాగించి ఇటీవల స్వామి సన్నిధి చేరిపోయారు. అనంతరం భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ స్వామిజీ సత్యాపందా



సాయిధామం (ఇన్‌సెట్‌లో) సాయిబాబా

పాత పింఛన్ సాధన దిశగా అడుగు పడాలి

ఉద్యోగపర్వం

● పట్లోళ్ల అనిల్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎస్‌సీపీఎస్‌ఈఏ



బషీరాబాద్ : 2014 సెప్టెంబర్-1న ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రతి ఒక్కరూ సీపీఎస్ అనే కొత్త విధానంలోకి నెట్టివేయబడినారు. ఈ సీపీఎస్ విధానంలో ఉద్యోగి జీతం నుంచి (బేసిక్-డీఏ) 10 శాతం తీసుకుని కూడా పదవీ విరమణ తర్వాత పింఛన్ ఇవ్వడంలేదు. పాత పింఛన్ విధానంలో జీతంలో నుంచి ఒక్క రూపాయి తీసుకోకపోయినా పింఛన్ అమలు చేస్తున్నారు. ఉద్యోగులందరూ ఒకే విధమైన ఉద్యోగ బాధ్యతలు చేస్తున్నప్పుడు ఇలా వ్యత్యాసం చూపడం సరికాదు. అందుకే ఉద్యోగులందరూ టీఎస్‌సీపీఎస్‌ఈఏ (తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పింఛన్ సిస్టం ఎంప్లాయిస్ అసోసియేషన్) ఒకే గొడుగు కిందకు వచ్చి సీపీఎస్ రద్దు దిశగా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం. ఇందులో భాగంగా ఫిబ్రవరి 26న నిజాం కళాశాలలో 36 వేల పైచిలుకు ఉద్యోగులతో శంఖారావం నిర్వహించి సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు సన్నద్ధం అయినాం. ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రభుత్వంగా పేరుగాంచిన తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి భారతదేశంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి నెంబర్ వన్‌గా ఉండాలని ఉద్యోగుల తరపున కోరుతున్నాను.

'హరితహారం'లో పురోగతి సాధించాలి

● లేనిపక్షంలో కఠిన చర్యలు
● రెవెన్యూ రికార్డులు పక్కాగా నిర్వహించాలి
● కలెక్టర్ ఎంవీ రెడ్డి

కీసర రూరల్ : హరితహారంలో పురోగతి సాధించని అధికారులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హరితహారం పురోగతిపై ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో హరితహారంలో భాగంగా 40 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికిగాను కేవలం 40 శాతం మాత్రమే నాటడం జరిగిందని తెలిపారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే బుధవారం మళ్లీ సమీక్షించనున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంలో పురోగతి సాధించని అధికారులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. హరితహారం ఓ మహాయజ్ఞం అని, అందులో మమేకం కానట్లయితే పాపం తగులుతుందని పేర్కొన్నారు. బాధ్యతతో పనిచేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కుత్బుల్లాపూర్ మండలంలో 44 శాతం, మేడ్చల్, మేడ్చల్, కీసర, ఘట్‌కేసర్ మండలాల్లో 35 శాతం, శామీర్‌పేటలో 28 శాతం మొక్కలు నాటడం జరిగిందని వెల్లడించారు. ఇప్పటివరకు కనీసం 60 శాతం మొక్కలు నాటాల్సి ఉండేదని అన్నారు. హరితహారం కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే 7 మంది సర్పంచ్‌ల చెక్ పవర్ రద్దు చేయడం, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మొక్కలకు జియో ట్యాగింగ్ ఏర్పాటు, హరిత సేవల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో కృష్ణ, డీపీవో సురేష్‌మోహన్, ఎల్‌డీఎం భుజంగరావు, మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఈఓపీఆర్‌డీలు, తదితరులు పాల్గొన్నారు.



.తెలంగాణ రెవెన్యూ మాస పత్రికను అవిష్కరిస్తున్న కలెక్టర్, తహసీల్దార్

రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ రికార్డుల అప్‌డేషన్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రికార్డులు పక్కాగా అప్‌డేట్ చేయాలని ఆర్‌డీవోలు, తహసీల్దార్‌లు, సూపరింటెండెంట్‌లు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని భూములు విలువైనందున రికార్డుల్లో పొరపాట్లు దొర్లకుండా చూడాలన్నారు. రికార్డులను అప్‌డేట్ చేసి ఈ-పాస్ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత తహసీల్దార్‌లపై ఉందన్నారు. ప్రభుత్వ, అసైన్డ్, పట్టా భూముల వివరాలు, బౌండరీల వివరాలను పక్కాగా రికార్డుల్లో పొందుపరచాలని సూచించారు. అసైన్డ్ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయి, ఎవరికి బదిలీ అయినాయి, ఎంత వినియోగంలో ఉన్నాయనే వివరాలు తహసీల్దార్‌ల వద్ద ఉండాలని చెప్పారు. ఇతర శాఖలకు కేటాయించిన భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. కేటాయించిన భూములను ఎంత, ఎందుకు ఇచ్చామో, ఏ సంవత్సరంలో ఇచ్చామో వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. వివాదాస్పద భూముఉలకు సంబంధించి కేసులు జ్యూడిషియల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు కౌంటర్‌లు దాఖలు చేయాలని ఆర్‌డీవోలు, తహసీల్దార్‌లకు సూచించారు. వీఆర్‌వో కార్యాలయాలను తహసీల్దార్‌లు అకస్మిక తనిఖీలు చేయాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించని వీఆర్‌ఓలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాడకంలో లేని బోరుబావులను మూసివేయాలని, అనుమతి లేని బోర్‌వెల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన ప్రదేశానికి తహసీల్దార్‌లు చేరుకోవాలని సూచించారు. ఆపద్బంధు, అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పరిహారం త్వరితగతిన అందేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ చట్టంలో ఉన్న హక్కులను వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కేశవరం, లక్ష్మాపూర్, మూడుచింతలపల్లిలో ముఖ్యమంత్రి హామీ మేరకు భూకేటాయింపుకు చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట తహసీల్దార్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో సురేందర్‌రావు, ఆర్‌డీవోలు హనుమంత్‌రెడ్డి, మధుసూదన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రాంచందర్, తహసీల్దార్‌లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ రెవెన్యూ మాసపత్రికను గురువారం జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ సురేందర్‌రావు, ఆర్‌డీఓలు హనుమత్‌రెడ్డి, మధుసూదన్, తహసీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి, పద్మప్రియ, తహసీల్దార్‌లు ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌లాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, తౌరివత్సల, తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసిన కిరణ్

అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న యువకుడి అరెస్ట్

ఘట్‌కేసర్: అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ సిఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కుషాయిగూడ శివసాయినగర్‌లో నివాసం ఉండే రాజోపోతు కిరణ్(23) గంజాయి విక్రయిస్తున్నాడనే సమాచారంతో గురువారం అతని ఇంటిపై దాడి చేయగా అతని వద్ద 34 గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి, ఒక్కొక్క ప్యాకెట్‌లో 9 గ్రాముల గంజాయి ఉందని తెలిపారు. గంజాయితో పాటు హోండాడియో స్కూటీ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో సిఐలు మల్లయ్య, శ్రీనివాస్, ఎస్‌ఐలు పద్మారావు, వేణుకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

తోళ్ల పరిశ్రమ ఏర్పాటును నిలిపివేయాలి

● మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

కీసర రూరల్ : తోళ్ల పరిశ్రమ ఏర్పాటును నిలిపివేయాలని మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కేఎల్లార్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేఎల్లార్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండలం, చెంగిచెర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న తోళ్ల పరిశ్రమను వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గంలో జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల పలు చెరువుల్లోని నీరు కలుషితం అయ్యాయన్నారు. రైతులు వేల ఎకరాల్లో పంటలు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మేడిపల్లి మండలం చెంగిచెర్ల గ్రామ పరిధి నరాపల్లి గ్రామానికి సరిహద్దులో కబేళా ఏర్పాటుచేసి నగరానికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందులోనే నూతనంగా మరో తోళ్ల పరిశ్రమను ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. చెంగిచెర్లలోని కబేళా వల్ల ఇప్పటికే నారపల్లి, చెంగిచెర్ల గ్రామాల్లోని భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయన్నారు. కబేళా వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో భరించరాని దుర్వాసన వెదజల్లుతోందని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కబేళా నుంచి బహిర్గతమయ్యే కలుషితపు రక్తపునీటితో చర్మ, శ్వాసకోస వ్యాధులు ప్రబలుతున్నాయని వెల్లడించారు. గర్భిణులు అనేక అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి పాలవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. చెంగిచెర్ల కబేళాలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న తోళ్ల పరిశ్రమను మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామస్థుల వినతి మేరకు వారం రోజుల్లో స్పందించి తోళ్ల పరిశ్రమను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయపోరాటానికైనా సిద్ధమేనని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, నారపల్లి సర్పంచ్ జె.శేషారావు, ఎంపిటీసీ పల్లె మాధవి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, చెంగిచెర్ల మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, అక్రం, నసీర్, శ్రీను, సురేష్, దేవేందర్, నరేందర్, రామారావు పాల్గొన్నారు.



కేఎల్లార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

స్మైలెక్స్ లేబరేటరీస్‌లో అగ్ని ప్రమాదం

● మంటలంటుకుని ఇద్దరు కార్మికులకు తీవ్రగాయాలు
● ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

జీడిమెట్ల/హైదరాబాద్: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ రసాయన పరిశ్రమలో బుధవారం రాత్రి రియాక్టర్ పేలి భారీ ప్రమాదం సంభవించింది. ఈ సంఘటనలో విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు కార్మికులు మంటల్లో తీవ్రంగా కాలిపోయి ఆస్పత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారు. మరొకరు ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. గురువారం ఉదయం వివిధ శాఖల అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే జీడిమెట్ల పారిశ్రామికవాడలోని మూడోఫేజ్‌లోని స్మైలెక్స్ ల్యాబొరేటరీస్‌లో బల్క్‌డ్రగ్స్ తయారుచేస్తారు. బుధవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో పరిశ్రమలోని మూడో అంతస్తులో ఉన్న ఫైలెట్ ఫార్మాబ్లాక్‌లోని రియాక్టర్స్ వద్ద ఇద్దరు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. సూరారం కాలనీ సాయిబాబానగర్ ముత్యాలబస్తీలో నివాసముంటున్న విజయనగరం జిల్లా, సాలూరు మండలం, చినబోరు బండగ్రామానికి చెందిన గొట్టెపు అప్పలనాయుడు (37), సూరారంకాలనీకి చెందిన జె.వీ శ్రీనివాస్‌లు(48) విధులు నిర్వహిస్తున్నారు. పూర్తి ఎయిర్ కండీషన్‌తో, మూసివేసి ఉన్న గదిలో ఉన్న రియాక్టర్‌లలో మిథనాల్‌ను కలుపుతుండగా సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. తోటి కార్మికులు అప్రమత్తమై వీరిని రక్షించడానికి ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. మంటలు ఆరిపోయిన తర్వాత వీరిని అక్కడి నుంచి గాంధీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే కాంట్రాక్ట్ కార్మికుడు అప్పలనాయుడు మృతి చెందాడు. మరో కార్మికుడు జేవీ శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉండటంతో యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఇతను దాదాపు 60శాతం కాలిపోయినట్టు వైద్యులు పేర్కొన్నారు. మృతుడు అప్పలనాయుడు భార్య నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదం జరిగిన పరిశ్రమ ఇదే..

ప్రమాదం జరిగిన స్మైలెక్స్ పరిశ్రమ సంఘటనా స్థలాన్ని జీడిమెట్ల సిఐ ఏ.శంకర్‌రెడ్డి, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాస్‌రెడ్డి, పిసిబి అధికారులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బిందు, పరిశీలించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. విజయనగరం జిల్లా, సాలూరు మండలం, చినబోరుబండ గ్రామానికి చెందిన గొట్టపు అప్పలనాయుడు, నాగమణిలు భార్య భర్తలు. వీరికి ఒక ఆడపిల్ల ఉంది. ఇటీవలనే ఊరిలో అప్పులు చేసి కుమార్తె పెళ్లి చేసిన అప్పలనాయుడు అప్పుతీర్చుకోవాలన్నా ఆశతో నగరానికి వచ్చి జీడిమెట్ల పారిశ్రామికవాడలోని స్మైలెక్స్ లేబరీటరీస్‌లో లక్ష్మన్ అనే కాంట్రాక్టర్ కింద పనిచేస్తున్నాడు. విధి వక్రీకరించి బుధవారం సాయత్రం పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో అప్పలనాయుడు ప్రాణాలు కోల్పోవడం అందరిని కలిసివేసింది. భార్య నాగమణి బోరున విలపిస్తుంది. మృతుని కుటుంబానికి పరిహారం అందివ్వాలని కోరుతున్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-33, పచ్చిమిర్చి-43, కాకరకాయ- 28, బీరకాయ-23, క్యాబేజి-11, బీన్స్-43, క్యారెట్-48, కాలిఫ్లవర్-23, దొండకాయ-23, చిక్కుడు-53, గోకరకాయ-33, బీట్‌రూట్-23, కాప్సికం-38, ఆలుగడ్డ-13, కీరా-15, దోసకాయ-19, సొరకాయ-15, పొట్లకాయ-18, కందగడ్డ-23 ఉల్లిపొరక-9, ఉల్లిగడ్డలు13, అరటి-9, చామగడ్డ-26, ముల్లంగి-9.



ప్రాణాంతకంగా డ్రైనేజీ గోతులు

- పైపులు వేసి గుంతలు పూడ్చడంలో నిర్లక్ష్యం
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు

మల్కాజిగిరి: జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసా..గుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగా పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పనుల జాప్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐతే డ్రైనేజీ కోసం తవ్వుతున్న గోతుల యుద్ధప్రాతిపదికన పైపులు బిగించి మ్యాన్‌హోల్స్ ఏర్పాటు వద్ద మాత్రమే కాస్త వదిలేసి మిగితా గోతులను పూడ్చాల్సి ఉంటుంది. అయితే కాంట్రాక్టర్లు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. గోతులు తీసిన తర్వాత వారం పది రోజులు అలాగే వదిలేస్తున్నారు. ఆ తర్వాత పైపులు వేసిన గోతులను పూడుస్తున్నారు. మధ్యమధ్యలో మ్యాన్‌హోల్స్ కోసం కాస్త వదిలేస్తున్నారు. రోడ్డు పొడవునా వదిలేసిన గోతుల కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నర్సింహారెడ్డినగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనుల కోసం జేసీబీతో గోతులు తీశారు. ఆ తర్వాత వారం వరకు పైపులు ఏర్పాటు చేయకుండా గోతులు అలాగే వదిలేశారు. ఆ రోడ్డులో నివాసం ఉండేవారు కాలు బయట పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం కారణంగా ప్రజల రాకపోకలు ఇబ్బందిగా మారాయి. రాత్రుళ్లు ఈ రోడ్ల వెంట వెళ్లేవారు గోతుల్లో పడి గాయాలపాలయ్యారు. ఇదిలా ఉండగా డ్రైనేజీ కోసం మారుతీనగర్‌లో సీసీ రోడ్డును మధ్యలోంచి తవ్వారు.



వెంకటాపురం డివిజన్ పరిదిలో వర్షలకు పూర్తిగా పాడైన రోడ్డు



నర్సింహ్మారెడ్డి నగర్‌లో ప్రమాదాలకు నిలయంగా మారిన డ్రైనేజీ గోతులు



మారుతీనగర్‌లో రోడ్డుమధ్యలోంచి డ్రైనేజీ ఏర్పాటుకోసం తవ్విన సీసీరోడ్డు

సుమారు నెల రోజులు గడుస్తున్నా తవ్విన సీసీ రోడ్డు వద్ద ఎలాంటి పనులూ చేపట్టలేదు. ఆ రోడ్డు వెంట వాహనదారులు వెల్లలేక అవస్థలు పడుతున్నారు. తవ్వకాలు జరపడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అల్వాల్‌లో..

వర్షం కారణంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. దీంతో పాటు డిస్టిబ్యూషన్ లైన్‌లు కారణంగానూ రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా మచ్చబొల్లారం, అల్వాల్ ప్రాంతాలలో ప్రధాన, అంతర్గత రోడ్లలో నీరు నిలిచి గుంతమయంగా మారాయి. గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వెంకటాపురంలో..

వెంకటాపురం డివిజన్ పరిధిలోగల బృందావన్‌కాలనీ, ఎస్‌వీఎస్‌కాలనీ రోడ్లు చిన్నపాటి వర్షానికి జలమయమవుతున్నాయి. రోడ్లపై మెకాల్లోతు నీరు చేరుతుంది. ఈ విషయాన్ని మునిసిపల్ సిబ్బందికి తెలియజేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ అధ్యక్షుడు రాధారావు తెలిపారు. సంవత్సర కాలంగా ఈరోడ్డు గుంతలమయంగా మారిందని, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిసిల్ అధికారులు స్పందించి ఈ రోడ్డు సమస్యలను శాశ్వతంగా పరిష్కారించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

వర్షం కారణంగా జాప్యం జరుగుతోంది

మల్కాజిగిరి పరిధిలో భూగర్భ డ్రైనేజీ పనులు వేగంగానే జరుగుతున్నాయి. అయితే వర్షాల కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోంది. అయినంత వరకు ఎప్పటికప్పుడు పనులు పూర్తిచేసేందుకు గాను ప్రయత్నిస్తున్నాం.



- ఈఈ అనిల్‌రాజ్

శ్రీరాంసాగర్ సభకు తరలిన టీఆర్ఎస్ నాయకులు



సభకు తరలుతున్న ఎమ్మెల్సీ హనుమంతరావు

అల్వాల్ : శ్రీరాంసాగర్ పునరుజ్జీవం సభకు అల్వాల్ సర్కిల్ పరిధిలోని అయా డివిజన్‌ల నుంచి వందలాది మంది టీఆర్ఎస్ శ్రేణులు సభకు బయలుదేరారు. ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు ఆధ్వర్యంలో అల్వాల్‌లోని తోట ముత్యాలమ్మ దేవాయలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరారు. ఈ సందర్భంగా హనుమంతారావు మాట్లాడుతూ 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మహయాజ్ఞాన్ని తలపెట్టారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేరడమే కాకుండా తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, శ్రీదేవి, నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, మురుగేష్, కపిల్, అనిల్‌కిషోర్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

వెంకటాపురం: తెలంగాణ వరప్రసాదైన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునర్జీవ పథకం నిజామాబాద్ జిల్లాలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పారంబిస్తున్న సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిలోని వెంకటాపరం డివిజన్ పరిధికి చెందిన కార్పొరేటర్ సబిత కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఆర్మూర్ నుంచి బాల్కొండ వరకు జరిగే భారీర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్సీ హనుమంతరావు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఇరిగేషన్ రంగంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నరని, బడ్జెట్‌లో సింహభాగం ఇరిగేషన్ రంగానికే కేటాయిస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్ : చిన్నారులందరికి తట్టు, రూబెల్లా వాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి పేర్కొన్నారు. గురువారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు వాక్సినూషన్ కార్యక్రమాన్ని అయిన ప్రారంభించారు. అంగన్‌వాడి కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వాక్సినూషన్ వేస్తున్నారని చిన్నారులకు తప్పకుండా వేయించాలని కోరారు. పోలీయో నిర్మూలన మాదిరిగా తట్టు, రూబెల్లా నివారణను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు జ్యోతీ శ్రీనివాస్‌గౌడ్, డిప్యూటి డిఎంహెచ్‌వో ఆనంద్ , వైద్యులు ప్రసన్నలక్ష్మీ, తహసిల్దార్ సరళ, సిడిపివో భవాని, డాక్టర్ ముకుంద్, రామారావు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్ బీజేపీ యువజన విభాగం బారతీయ జనతాపార్టీ యువమోర్చా మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షునిగా జిల్లెల భరత్‌యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పంజాల సదానంద్‌గౌడ్ భరత్‌యాదవ్‌ను బీజేవైఎం అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌కే శ్రీనివాస్, జిల్లెల రవియాదవ్, అధ్యక్షుడు సదానంద్‌గౌడ్ పాల్గొన్నారు. **(మల్కాజిగిరి)**

'చిన్నారులకు నులిపురుగుల మందు వేయించాలి'

అల్వాల్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని గురువారం అల్వాల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి డిఎంహెచ్‌వో ఆనంద్ ప్రారంభించారు. చిన్నారులందరికి నులిపురుగుల నిర్మూలన కోసం అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసన్న లక్ష్మీ, సావిత్రి, హెలన్‌నిర్మల, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

వైభవంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

మల్కాజిగిరి : మూడురోజులుగా కొనసాగుతున్న మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి వారి ఆరాధనోత్సవాలు ఉత్తరా రాధనతో గురువారం ముగిశాయి. ఉదయం నిర్మాల్య సేవ, అష్టోత్తర శతనామపారాయణం, కనకమహాపూజ, విశేషఫల పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక రథంపై ఆసీనులను చేసి భక్తుల దర్శనార్థం పురవీధుల ద్వారా ఊరేగించారు. దారిపొడవునా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. వెంకటేశ్వరనగర్‌లోని మఠం నుంచి బయలు దేరిన స్వామి వారి రథం వెంకటేశ్వర నగర్, బ్యాంక్‌ఇఫ్ ఇండియా, మల్కాజిగిరి చౌరస్తా, గాంధీపార్కు, పోలీస్‌స్టేషన్ రోడ్డు మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. రథోత్సవం ముందు భాగంలో మహిళలు కోలాటాలు నిర్వహిస్తూ రాఘవేంద్రుని స్థుతిస్తూ నడిచారు. రాఘవేంద్ర స్వామి వారి ఆరాధ నోత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు మేనేజర్ మహేష్‌బాబు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



స్వామివారిని ఊరేగిస్తున్న అర్చకులు

ఘనంగా లిటిల్ ఫ్లవర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. జానపద, పాశ్యాత్య, దేశభక్తి, సినీ పాటలకు అనుగుణంగా విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ కే.సదానంద్ మాట్లాడుతూ విద్యార్థులను చదువులతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలో రాణించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి సదానంద్, డైరక్టర్ శరత్‌చంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

మల్కాజిగిరి: గోకులాష్టమి శ్రీకృష్ణాష్టమిని మల్కాజిగిరిలోని నారాయణ కానెప్ట స్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలో తల్లితండ్రులు అందంగా ముస్తాబు చేసి స్కూల్లో నిర్వహించిన ప్రధర్శనల్లో చిన్నారులు పాల్గొని కృష్ణుని వేషధారణలో సందడి చేశారు.



ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ తదితరులు

ఉత్సాహంగా తీజ్ పండుగ

ఆనందంతో నృత్యాలు చేసిన గిరిజన మహిళలు

మేడ్చల్ : గిరిజనులకు అత్యంత ప్రధానమైన తీజ్ పండుగను గురువారం మేడ్చల్ మండలం సైదోనిగడ్డ తండాలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాకు చెందిన గిరిజన యువతులు, మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. గిరిజనుల సంప్రదాయమైన నృత్యాలతో తండా సందడిగా మారింది. గిరిజన యువతులు తీజ్ పండుగకు పది రోజుల ముందు ప్రత్యేకంగా తయారు చేసిన బుట్టలో నవధాన్యాలను పోసి గడ్డితో తయారు చేసిన మంచంపై ఉంచుతారు. పది రోజుల తర్వాత పండుగ రోజు బుట్టలను తెరుస్తారు. బుట్టలో పోసిన నవధాన్యాలు ఏ బుట్టలో ఎంత ఏపుగా పెరిగితే అంత మంచి జరుగుతుందని గిరిజనుల నమ్మకం. చివరి రోజు బుట్టలో పెరిగిన మొక్కలతో ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తండాలోని గిరిజనులంతా ఒకచోట చేరి ఆనందంతో నృత్యాలు చేస్తారు. అనంతరం మొక్కలు కల్గిన బుట్టలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ప్రతీ సంవత్సరం ఈ తీజ్ పండుగను సైదోనిగడ్డాలో కన్నుల పండువగా నిర్వహిస్తారు. గురువారం జరిగిన ఈ తీజ్ పండుగలో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ పాల్గొని ఉత్సాహంగా గిరిజనులతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరదారెడ్డి, రాగజ్యోతి, రాహుల్‌యాదవ్, మల్లేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంటలో అక్రమనిర్మాణాల కూల్చివేత

శామీర్‌పేట : సంబందిత పంచాయతీ, హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండా దర్జాగా, అక్రమంగా నిర్మించిన గదులు, ఇతర నిర్మాణాలను పంచాయతీ అధికారులు గురువారం ఎట్టకేలకు కూల్చివేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట గ్రామపంచాయతీ , హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండా పలువురు సెల్లార్, జీ ప్లస్ టూ కాకుండా అదనంగా మరో అంతస్తులను నిర్మించారు. ఈ గ్రామంలో అక్రమ నిర్మాణాలపై గ్రామస్తులు పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనితో గురువారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ ఆదేశాల మేరకు శామీర్‌పేట ఈఓఆర్‌డీ మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో పలువురు పంచాయతీ అధికారులు తూంకుంట గ్రామ పరిధిలో గల పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. రెండు జెసిబి యంత్రాలతో దాదాపు 12 అక్రమ నిర్మాణాలను, సెల్లార్‌లను అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డీ మాట్లాడుతూ మండలంలోని తూంకుంటలో గాని ఇతర గ్రామాల్లో గాని ఎవరైనా పంచాయతీ, హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అక్రమంగా నిర్మాణాలను చేస్తే వాటిని ఉపేక్షించకుండా కూల్చివేస్తామని హెచ్చరించారు.

కాకి లెక్కలకు..చెక్

- ప్రతి మొక్కకూ పక్కాగా లెక్క
- హరితహారం మొక్కలకు జియోట్యాగింగ్
- ట్యాగింగ్‌లో 18వ స్థానంలో జిల్లా



(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కకు లెక్క ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. కొందరు వ్యక్తిగతంగా మొక్కలు నాటుతూ ఉంటే, మరికొందరు సామూహికంగా మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల హరితహారం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం గతనెల 12వ తేదీన మూడవ విడత హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత రెండు విడతల్లో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు సంబంధించి సరైన లెక్కలు లేవు. నాటిన మొక్కలు ఎన్ని ...? వాటిలో బతికిన మొక్కలు ఎన్ని అనే సరైన వివరాలు అధికారుల వద్ద లేవు. జిల్లాలో మొదటి, రెండవ విడతల హరితహారం కింద నాటిన మొక్కల వివరాలు, వాటిలో బతికిన మొక్కల సమాచారం పక్కాగా లేదు. ఇలాంటి పరిస్థితులు ఇతర జిల్లాల్లోనూ నెలకొన్నాయి. నాటిన మొక్కలకు సంబంధించి ఇక కాకి లెక్కలు కాకుండా నాటిన ప్రతి మొక్కకు పక్కా లెక్కా ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తున్నారు. గూగుల్ మ్యాప్‌తో ఆయా ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ప్రాంతాల వారీగా మొక్కలను ట్యాగింగ్ చేస్తున్నారు. నాటిన మొక్కలను జియో ట్యాగింగ్ చేయడం ద్వారా మొక్క మొక్కకు లెక్క ఉంటుంది. అంతేకాకుండా మొక్కలను సంరక్షించే విషయంలో జవాబుదారీతనం పెరగనుంది. తద్వారా నాటిన మొక్కల్లో చాలా వరకు బతకడానికి అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, మూడవ విడత హరితహారం కింద వికారాబాద్ జిల్లాలో 1.25 కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటి వరకు 36.15 లక్షల మొక్కలు నాటారు. ఇంత వరకు 4961 స్థలాల్లో నాటిన 8,63,939 మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేశారు. హరితహారం మొక్కలను జియో ట్యాగింగ్ చేయడంలో వికారాబాద్ జిల్లా 18వ స్థానంలో కొనసాగుతోంది.

కాకి లెక్కలకు చెక్ ...

రెండు విడతల హరితహారం కార్యక్రమంలో జిల్లాలో ఎన్ని మొక్కలు నాటారు, నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయనే పక్కా సమాచారం అధికారుల వద్ద అందుబాటులో లేదు. మొక్కలు నాటాలని ఉన్నతాధికారులు లక్ష్యం నిర్దేశించడంతో మొక్కలు నాటకున్నా ... నాటినట్లు రికార్డుల్లో నమోదు చేసుకున్నారు. అయితే ఇలాంటి కాకి లెక్కలకు చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతో నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మొక్కలు నాటిన ప్రాంతాలను, మొక్కలను జియో ట్యాగింగ్ చేయడం ద్వారా కాకి లెక్కలకు చెక్ పడనుంది. అంతే కాకుండా నాటిన మొక్కల పరిస్థితిని కూడా ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్ ద్వారా తెలుసుకోవచ్చు.

2018 నాటికి 'కాగ్నా' బ్రిడ్జి కం బ్యారేజీ

- 25 ఫీట్ల ఎత్తులో నిర్మాణ పనులు
- అధునాతన రిగ్గింగ్ మిషన్ల ద్వారా పనులు
- పాత వంతెన కెనాళ్ల మూసివేతకు నిర్ణయం
- తాండూరు కాగ్నానదిలో పెరగనున్న నీటి మట్టం



కాగ్నానదిలో ప్రవహిస్తున్న వర్షపు నీరు(ఫైల్)

తాండూరు: తాండూరు-కొడంగల్ రోడ్డు మార్గంలో కూలిన ఆర్‌అండ్‌బీ వంతెన నిర్మాణం 2018 ఆగస్టు నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 2016లో భారీ వర్షం కురియడంతో వంతెనపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహించడం వల్ల పురాత నమైన ఈ వంతెన కూలిన విషయం విధితమే. జాతీయ రహదారికి లింక్ ఉన్న తాండూరు-కొడంగల్ రోడ్డు కాగ్నానదిపై ఉన్న వంతెన కూలడం వల్ల 15 రోజుల పాటు రాకపోకలు స్తంభించిపోయి ప్రజలు వాహనారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో నాపరాయి ముక్కలు వేసి తాత్కాలికంగా కాగ్నానదిపై రోడ్డు వేశారు. ఈ సీజన్‌లో భారీ వర్షం కురిస్తే తాత్కాలిక వంతెన కూలిపోయే అవకాశం ఉంది. రూ.16కోట్ల వ్యయంతో బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, మహేందర్‌రెడ్డి శంకుస్థాపనలు పూర్తి చేశారు. కాంట్రాక్టు దక్కించుకున్న ఎంసీఎస్‌ఆర్ కంపెనీ అనుమతి లేని కాగ్నా నది ఇసుక వాడకంపై రెవన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కాంట్రాక్టర్‌పై కేసు నమోదైంది. ఈ వ్యవహారంతో పనుల స్పీడ్‌కు బ్రేక్ పడింది. బ్రిడ్జి కం బ్యారేజీ ని ఇసుక లెవల్ నుంచి 7ఫీట్ల ఎత్తు పెంచి నిర్మించనున్నారు. బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణంకోసం 6 ఎకరాల భూ సేకరణను రెవెన్యూ శాఖ చేపట్టింది. బ్రిడ్జి కం బ్యారేజీ కోసం డ్రిల్ రిగ్గింగ్ అధునాతన టెక్నాలజీ మిషన్‌ను వైజాక్ నుంచి తెప్పించారు. 70 మీటర్ల లోతు, 6ఫీట్ల వెడల్పు గోతిని తవ్వే ఈ మిషన్‌తో పనులు ఊపందుకున్నాయి. వంతెన కోసం 64పిల్లర్లు ఏర్పాటు చేయబోతుండగా, అందులో 4పిల్లర్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాంట్రాక్టు వ్యవధి ఈ ఏడాది డిసెంబర్ వరకే ఉండగా అప్పటి వరకు పనులు పూర్తి జరిగే అవకాశం కనిపించడం లేదు. 2018 డిసెంబర్ వరకు గడువు పెంచే అవకాశాలు ఉన్నాయి. బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం పూర్తి జరిగితే అధిక వర్షాలు కురిసి 25 ఫీట్ల బ్రిడ్జి పై నుంచి నీరు ప్రవహిస్తేనే పాత తాండూరు వైపు నీరు ప్రవహించే అవకాశం ఉంది. పాత తాండూరు పంప్‌హౌస్ వద్ద ఇదివరకే చెక్ డ్యాం నిర్మాణం జరిగినందున భవిష్యత్తులో బషీరాబాద్, నవాంద్గి, ఇందర్‌చెడ్ మీదుగా కర్ణాటక రాష్ట్రం లోహడ్ ప్రాంతం మల్కెడ్ మీదుగా భీమా నదిలో కలిసే అవకాశం లేదు. గతంలో తాండూరులో చెక్ డ్యాం లేని కారణంగా తాండూరు కాగ్నా నది మీదుగా ప్రవహించే నీరు కర్ణాటకకు వెళ్లేది. చెక్ డ్యాం నిర్మాణంతోపాటు ఆర్‌అండ్‌బీ బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మాణం పనులు పూర్తి జరిగితే పెద్ద ప్రవాహమే వస్తే తప్పా కర్ణాటకకు నీరు ప్రవహించదు. కాగ్నానదికి ఆనుకుని ఉన్న 2 కిలో మీటర్ల పొడవు వ్యవసాయ బోరు భూములన్నింటికీ నీటి మట్టం పెరగనుంది. కొత్త వంతెన నిర్మాణం తర్వాత పురాతన వంతెనకు సంబంధించి 90కెనాల్స్‌ను మూసివేయనున్నారు. భారీ వర్షం కురిస్తే 15 ఫీట్ల మేరకు వాగుపొంగి పొర్లి ప్రవహిస్తుంది. 25ఫీట్ల ఎత్తులో కొత్త వంతెన నిర్మాణం జరుగుతున్నందున కర్ణాటకకు నీరు ప్రవహించే అవకాశం లేదు.

కిసాన్‌మిత్ర ఫిర్యాదుల పరిష్కారంలో

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- హరితహారం లక్ష్యాలు సాధించాలి
- సమీక్షలో జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్



ఎంపీటీసీ నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్

మర్పల్లి : హరితహారం, కిసాన్‌మిత్ర పైన వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠినమైన చర్యలు ఉంటాయని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దివ్యదేవరాజన్ హెచ్చరించారు. గురువారం మర్పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో తప్పని సరిగా 40 వేల మొక్కలు నాటించాలన్నారు. మండలంలో 7.60 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాన్ని నిర్దేశిస్తే కనీసం 2 లక్షల మొక్కలు కూడా దాటలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. హరితహారం లక్ష్యం సాధించే దిశగా ప్రతి శాఖ అధికారి చొరవ చూపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో, ప్రభుత్వ స్థలాల్లో, గ్రామ పంచాయతీ ఆవరణల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. పాఠశాలల్లో మొక్కలు నాటితే పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి ఒక మొక్కను బతికించుకునే అవకాశం ఉంటుందని, ఒక్కో విద్యార్థి కుటుంబం 5 మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. వర్షాలు కురుస్తున్నందున వెంటనే కూలీలతో గుంతలు తీయించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. చెరువులు, కుంటల వద్ద ఈత మొక్కలను అధికంగా నాటించాలన్నారు. కిసాన్‌మిత్ర హెల్ప్‌లైన్‌కు వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించకుండా అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు స్వీకరించి వారంలోనే ఆ సమస్యలు పరిష్కారం కావాలని ఆమె ఆదేశించారు. కిసాన్‌మిత్రలో వచ్చిన ఫిర్యాదులపైన కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి అధికారుల పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. కొత్త జిల్లాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని ఆమె సూచించారు. తమ గ్రామంలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజల్లో అపోహ వచ్చిందని, అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తే ప్రతి గ్రామానికి కలెక్టర్ రావాల్సిన అవసరం ఉండదని ఆమె చెప్పారు.

మర్పల్లి ఆసుపత్రిలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలి

మర్పల్లి ఆసుపత్రిలో ఆంబులెన్స్ లేక పేదవారికి సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉన్నాయని మర్పల్లి ఎంపీటీసీ ఫసియొద్దీన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా 108 ఆంబులెన్స్ లేదని, చుట్టు పక్కల నుంచే వచ్చే గ్రామాల ప్రజలు మెరుగైన చికిత్స కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేటు వాహనాలు ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందని, మర్పల్లి ఆసుపత్రిలో ఆంబులెన్స్‌ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతుల ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సిములు, ఈవోపీఆర్డి అశోక్, ఏవో వసంత, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పూడూరుకు డిప్యూటీ స్పీకర్ రాక...

మేడ్చల్ : మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి నేడు(శుక్రవారం) డిప్యూటీ స్పీకర్ విచ్చేస్తున్నట్లు మండల పరిషత్ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పరిధిలోని అభిమన్యు కంపెనీలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారని అధికారులు తెలిపారు.

మేడ్చల్ విద్యుత్ ఏఈ బదిలీ...

మేడ్చల్ : విద్యుత్ ఏఈగా పనిచేస్తున్న మోజేస్ బదిలీ అయ్యారు. విద్యుత్ శాఖ ఎండీ, ఛైర్మన్ రఘుమారెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. అజామాబాద్‌కు మోజెస్‌ను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా మేడ్చల్ పట్టణ విద్యుత్ ఏఈగా ఆయన ప్రజలకు సేవలందించారు.

'మొక్కలను నాటి సంరక్షించాలి'

శామీర్‌పేట : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సర్పంచ్ కృష్ణ అన్నారు. గురువారం తుర్కపల్లి పంచాయతీ పరిధిలో సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, పంచాయతీ సభ్యులు కలిసి 1200 ఈత మొక్కలను నాటారు. హరితహారంలో భాగంగా వారు ఈ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు గ్రామ ప్రజలు ఉద్యమంలా ముందు కొచ్చి మొక్కలను నాటి వాతావరణంలో సమతూల్యతకు దోహదపడాలన్నారు. మొక్కలను నాటితేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జహంగీర్, ఉపసర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లిలో ఈత మొక్క నాటుతున్న సర్పంచ్ తదితరులు

లక్ష్మాపూర్‌లో...

శామీర్‌పేట రూరల్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ కటికెల శ్యామల అన్నారు. గురువారం శామీర్‌పేట మండలం లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీలో హరితహారంలో భాగంగా ఉసిరి, దానిమ్మ, మామిడి, తులసి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు ఇచ్చిన మాట ప్రకారం గ్రామస్థులు ఇంటింటికి ఆరేసి మొక్కలను నాటాలన్నారు. మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. వచ్చే ఏడుకల్లా ఏపుగా పెరిగిన మొక్కలను గుర్తించి ఆ కుటుంబానికి రేండేసి పాడి గేదేలు ఇస్తామని సీఎం కేసీఆర్ వాగ్దానం చేశారని ఆమె గుర్తు చేశారు. ఉపసర్పంచ్ నర్సింహులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండి రవీందర్, పవన్‌కుమార్, ఎల్లగౌని చిత్తయ్య, లతప్రభాకర్, లక్ష్మన్, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు సింగం ఆంజనేయులు, నాయకులు మంద స్వామి, సింగం నర్సింగరావు, మంగ క్రిష్ణ, శ్రీనివాస్ చారి, రాజు, మహిళలు లావణ్య, అనురాధ, వనజ, నాగమ్మ, అనిత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో...

మూడుచింతలపల్లిలో సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షిస్తేనే వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతి ఇంటికి ఆరేసి మొక్కలను నాటి సీఎం ఇచ్చే రెండు పాడి గేదెలను గెలుచుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బావుసింగ్, వెంకటేష్, మహిళలు పాల్గొన్నారు.



లక్ష్మాపూర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్యామల



మూడుచింతలపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఎంఆర్ఈఎం కాలేజీలో రక్తదాన శిబిరం

మేడ్చల్ : కిష్టాపూర్ గ్రామ పరిధిలో గల మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ కాలేజీ(ఎంఆర్ఈఎం)లో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ మెడికల్ అండ్ ఎస్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కంటి వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రోటరీ క్లబ్ ఆఫ్ మెడికల్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కార్యదర్శి స్వరూప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానంతో మరొకరి ప్రాణం నిలుస్తుందన్నారు. రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలేజీ ఛైర్మన్ మల్లారెడ్డి, సెక్రటరీ కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ సతీష్‌కుమార్, హెచ్ఓడీలు, విద్యార్థులు, గ్రామస్థులు, ప్రిన్స్‌పాల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టీడీపీ మేడ్చల్ నగర పంచాయతీ అధ్యక్షుడు చేపరాజు ఆధ్వర్యంలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు60 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేపరాజు మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పిల్లల్లో గల నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంజిత్‌ముదిరాజ్, ఎన్.ఎన్.లింగం, శివ, యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు కట్ట మరమ్మతుకు సర్వే : ఈఈ బీంప్రసాద్

శామీర్‌పేట రూరల్ : శామీర్‌పేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని పెద్ద చెరువు కట్టకు మరమ్మతులు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇరిగేషన్ ఈఈ బీంప్రసాద్ తెలిపారు. గురువారం గ్రామంలోని పెద్ద చెరువును సర్పంచ్ శ్యామలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట దాదాపుగా 800 మీటర్ల పొడవు ఉందనీ, చెరువు కట్ట ఎత్తు, వెడల్పులను పెంచడానికి సర్వే చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నర్సయ్య, ఏవో వాసుదేవ్, వార్డు సభ్యులు చిత్తయ్య, రవీందర్, లత ప్రభాకర్, రైతు సంఘం మండలాధ్యక్షుడు ఆంజనేయులు, రైతులు పరమేష్, క్రిష్ణ, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



నగర పంచాయతీ చంద్రానగర్ కాలనీలో గురువారం సీసీ రోడ్డు పనులను టీఆర్ఎస్ నాయకులు విష్ణుచారి, సుధాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, యాదగిరి, లక్ష్మీనారాయణ తదితరులు ప్రారంభించారు. - మేడ్చల్



గుండ్లపోచంపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

కొనసాగుతున్న భూక్రమబద్ధీకరణ పనులు

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన గుండ్ల పోచంపల్లి గ్రామంలో భూక్రమబద్ధీకరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వీఆర్వో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి వచ్చే రెవెన్యూ అధికారులకు ప్రజలు పూర్తి వివరాలను అందజేసి సహకారం అందించాలన్నారు. పూర్తి జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్ల మల్లికార్జున్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

శామీర్‌పేట రూరల్: మారుమూల గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవచూపుతున్నారని టీఆర్ఎస్ పార్టీ లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షుడు ఎల్లగౌని చిత్తయ్య అన్నారు. గురువారం శామీర్‌పేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్‌కు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు అధిక నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ గొప్ప వ్యక్తి అన్నారు. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నరని ఆయన చెప్పారు. సర్పంచ్ కటికెల శ్యామల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌటె నర్సింహులు, వార్డు సభ్యులు పవన్‌కుమార్, బండి రవి, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, గ్రామ అధ్యక్షుడు మంగ క్రిష్ణ, మాజీ సర్పంచ్ సింగం సత్తయ్య, మంద స్వామి, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు సింగం ఆంజనేయులు, లక్ష్మన్, మాజీ ఎంపీపీ సింగం సత్యనారయణ, విద్యాకమిటీ ఛైర్మన్ బండి జగన్నాథం, నాయకులు ప్రభాకర్, సురేష్, గోపాల్, నర్సింగరావు, హరిక్రిష్ణ, ముత్యాలు, వీరేశం, నర్సయ్య, ఆనంద్, వేణు, హరీష్, భూపాల్, మహిళలు లలిత, పెంటమ్మ, వీరమణి, మంజుల, శ్రీలత, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న చిత్తయ్య

ఎమ్మెల్యే పద్మావతిని సత్కరించిన వీణసురేందర్‌గౌడ్

హుజుర్‌నగర్ ఎమ్మెల్యే పద్మావతిని గురువారం గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ నాయకురాలు, స్నేహ మహిళా సొసైటీ బ్యాంకు అధ్యక్షురాలు శివలింగారి వీణాసురేందర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు.

\- మేడ్చల్



ఎస్సీ వర్గీకరణ బిల్లు

వెంటనే ప్రవేశ పెట్టాలి

● ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఆనందరావుమాదిగ



కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కీసర రూరల్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేవాల్లోనే బిల్లు పెట్టి చట్ట బద్దత తేవాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఇన్‌ఛార్జి వంగూరి ఆనందరావుమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లాలోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆనందరావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు జూలై 20 నుండి ఆగస్టు 10 వరకు నిరవధిక సమ్మెలు, నిరసన ప్రదర్శనలు దిగ్దంధనాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట గురువారం ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. బీజేపీ గతంతలో ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా అధికారంలోకి వస్తే వంద రోజుల్లో అమలు చేస్తామన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు ఈ సమావేశాల్లోనే జీవోకు చట్టబద్దత తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిల పక్షంగా మరోమారు కేంద్రంపై వత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రాణాలర్పించైనా ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటామని అన్నారు. రెండుగంటల ధర్నా అనంతరం కలెక్టర్ ఎంవీ.రెడ్డికి వినతి పత్రాన్ని అదజేశారు. ఈ ధర్నా కార్యాక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అశోక్‌మాదిగ, కేశపాక రంచందర్‌మాదిగ, నాగేశ్‌మాదిగ, శ్రీనుమాదిగ, నర్సయ్యమాదిగ, ఎర్రోజు యాదయ్య మాదిగ, కేశవులుమాదిగ, పరశురాంమాదిగ, ధర్మేందర్ మాదిగ, మురళిమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● టీఎస్‌టీయూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్‌రెడ్డి



డివిజన్ పాలనాధికారికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న యూఎస్‌పీసీ సభ్యులు

కీసర రూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) డిమాండ్ చేసింది. యుఎస్‌పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కీసర మండల విద్యాధికారి శశిధర్, కీసర డివిజన్ పాలనా అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా టీఎస్‌టీయుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు నూతన ఆర్థిక విధానాల అమలులో భాగంగా నాటి ఎన్‌డీఏ ప్రభుత్వం జనవరి 2014 నుండి నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి, పెన్షన్ నిధులను షేర్ మార్కెట్‌కు తరలించారన్నారు. అనంతరం అధికారలోకి వచ్చిన యుపీఏ ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల నిరసనలను బేఖాతరు చేసి వామపక్ష పార్లమెంట్ సభ్యుల వయతిరేఖతను విస్మరించి, బీజేపీ మద్దతుతో 2013 సెప్టెంబర్‌లో పిఎఫ్‌ఆర్‌డీఏను చట్టబద్దంచేసి ఉద్యోగ, ఉపాద్యాయ కార్మికుల గొంతు కోసిందని ఆరోపించారు. టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్ ప్రధానకార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షాఇరవై వేలు ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంభాలను అభద్రతకు గురి చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపెందర్, గణేష్, విఆర్‌కే మూర్తి, రమేష్, రవి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంట్లో 'దీపం'



- నిరుపేదలందరికీ సబ్సిడీపై గ్యాస్ కనెక్షన్లు
- ఇక నుంచి 'దీపం' పథకం బాధ్యత తహసీల్దార్లకు..
- జాప్యాన్ని నివారించేందుకు కొత్త మార్గదర్శకాలు జారీచేసిన సర్కార్
- జిల్లాకు కొత్తగా 15,797 కనెక్షన్లు మంజూరు
- దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

అర్హులైన నిరుపేదలందరికీ సబ్సిడీపై గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు జిల్లాయంత్రాంగం సన్నాహాలు చేస్తుంది. మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాలతో ఏర్పడింది. 90శాతం కుటుంబాలు వంటగ్యాస్‌నే వినియోగిస్తున్నారు. పలు గ్రామీణ మండలాల్లో ఇప్పటికీ కట్టెలతోనే వంటలు చేస్తున్నారు. సాధారణంగా గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఒక కనెక్షన్ పొందేందుకు గానూ దాదాపు రూ.6వేల వరకు ఖర్చు వస్తుంది. ఈ నేపథ్యంలో రోజువారీగా కూలి చేసుకుని జీవనం గడించే వారు. ఇంతపెద్ద మొత్తంలో డబ్బులు వెచ్చించి గ్యాస్‌కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతినిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలు, పేదలకు దీపం పథకం ద్వారా గ్యాస్‌కనెక్షన్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే నిరుపేదలపై వారిని గుర్తించి, వారందరికీ కూడా దీపం పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఉన్నటువంటి మార్గదర్శకాలను చేర్పులు, మార్పులు చేస్తూ... ప్రభుత్వ కొత్తగా మార్గదర్శకాలను రూపొందించింది. గతంలో దీపం పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మండల ప్రజా పరిషత్ అధి కారి(ఎంపీడీఓ)చూసేవారు. ప్రస్తుతం ఆ బాధ్యల నుంచి వారిని తొలగించి తహసీల్దాలర్లకు అప్పగించింది. కొత్త మార్గదర్శకాలను పకడ్బంధీగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తుంది. జిల్లాలో కీసర, మల్కాజ్‌గిరి రెవెన్యూ డివిజన్లలో 14 మండలాలు ఉన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఈ ప్రాంతానికి దాదాపు 24వేల దీపం కనెక్షన్లను మంజూరు చేశారు. వీటన్నింటినీ లబ్ధిదారులు వినియోగించుకున్నారు. జిల్లాలో దీపం పథకం కింద కొత్తగా మరో 15,797 కనెక్షన్లు మంజూరయ్యాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదలకు కనెక్షన్లు ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది. జిల్లాలోని 14మండలాల్లో గ్యాస్‌కనెక్షన్లు లేని కుటుంబాల జాబితాను రూపొందించేందుకు పౌరసరఫరా శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల అధికారులు చేపట్టిన సర్వేల్లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 40వేల మంది పేదలకు గ్యాస్ కనెక్షన్లు లేనట్టుగా గుర్తించారు. పట్టణాల్లో వాడల్లో, గ్రామాల్లో సర్వే చేపట్టి, అర్హులైన కుటుంబాలకు కనెక్షన్లు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. అర్హులైన దీపం లబ్ధిదారులకు రూ.వేయి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. గ్యాస్ నింపిన సిలిండర్‌తోపాటు రెగ్యులేటర్, పైపు ఇవ్వనున్నారు. గ్యాస్ పొయి కావాల్సిన వారు అదనంగా మరో రూ.1200వరకు చెల్లించాల్సి తీసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది.

6



కొత్త మార్గదర్శకాలు విడుదలయ్యాయి

దీపం పథకం కింద కనెక్షన్లు ప్రక్రియను పూర్తిగా తహసీల్దార్లకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎంపిక తహసీల్దార్ల ద్వారా చేపట్టాలని తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. నిరుపేదలైన వారికి దీపం పథకం తప్పకుండా అందేలా చూస్తాం. ఆహారభద్రతకార్డు ఉన్న వారికీ ఎలాంటి గ్యాస్ కనెక్షన్ లేదని ఎల్‌పీజీ వెబ్‌సైట్‌లో ధ్రువీకరించుకుని రావాలి. రెవెన్యూ అధికారులు దరఖాస్తులను పరిశీలించి దీపం కనెక్షన్ మంజూరు చేస్తారు.

- ఇన్‌చార్జి డీఎస్‌వో శ్రీనాథ్

గతంలో కనెక్షన్ల మంజూరు ఇలా..

గతంలో దీపం పథకం కింద పేదలు సబ్సిడీ వంటగ్యాస్ కనెక్షన్ పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవో, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకునేవారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరాలు తెలియజేస్తే వారు స్థానికంగా ఉన్న రేషన్‌డీలర్ల వద్ద ఉన్న జాబితా ఆధారంగా విచారించేవారు. అనం తరం అర్హులు జాబితాను సిద్ధం చేసి పౌరసరఫరాల శాఖకు పంపేవారు. వారు ఆ జాబితాల్లోని లబ్ధిదా రులతో తుది జాబితా రూపొందించి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందేవారు. ఇదంతా జరిగేందుకు అధిక సమయం పట్టేది.

ప్రస్తుత పరిస్థితి

ఈ జాప్యాన్ని నివారించేందుకు ఎంపిక బాధ్యతను ఇప్పుడు తహసీల్దారకు అప్పగించారు. ఇకనుంచి దరఖాస్తులను లబ్ధిదారులు తన పరిధిలోని తహసీల్దారుకు అందజేసేలా నిబంధనల్లో మార్పులు చేశారు. అందిన దరఖాస్తులను వెంటనే తహసీల్దారు కార్యాలయంలో సిద్ధంగా ఉన్న రేషన్‌కార్డుల జాబితా, నాన్‌ఎల్‌పీజీ జాబితాను ఆన్‌లైన్‌లో పరిశీలించనున్నారు. లబ్ధిదారుల ఆధార్ వివరాలు సేకరించి అర్హుల జాబితా సిద్ధం చేసి, పౌరసరఫరాల శాఖకు పంపిన పక్షంలో జిల్లా కలెక్టర్ ఆమోదంతో వెంటనే మంజూరు చేస్తారు. దీంతో జాప్యం లేకుండా లబ్ధిదారుల కనెక్షన్లు పొందే అవకాశం కలుగుతుంది. ఈ జాబితాను మంత్రి ఆమోదం పొందాల్సి అసవరం లేదు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత లబ్ధిదారులు కొంత రుసుం చెల్లించి గ్యాస్ కనెక్షన్ పొందాల్సి ఉంటుంది. సురక్ష పైపు కోసం రూ.190, పాస్‌బుక్‌కు రూ.50, కనెక్షన్ పొందేరోజు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. కేంద్రం అందించే రాయితీ

దద్దరిల్లిన మండల సభ

- కేసీఆర్, ఎంపీపీలకు వ్యతిరేకంగా నినాదాలు
- మా నిధులు మాకూ కేటాయించండి..
- కీసర మండల సర్వ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీలు

కీసర: కేసీఆర్ డౌన్... డౌన్. ఎంపీపీ డౌన్..డౌన్ అనే నినాదాలతో కీసర మండల పరిషత్ దద్దరిల్లింది. మండల సర్వ సభ్య సమావేశాన్నికి అధ్యక్షతన వహిస్తున్న ఎంపీపీ డౌన్... డౌన్ అంటూ సమావేశం హాల్ హోరెత్తింది. ఎంపీటీసీల నిధులు కేటాయించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది అంటూ ఎంపీటీసీలు టీఆర్‌ఎస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహానం వ్యక్తం చేశారు. మా నిధులు మాకూ కేటాయించండి అంటూ ఎంపీటీసీలు మండల సర్వ సభ్య సమావేశంలో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీలు బహిష్కరించారు. గురువారం ఎంపీపీ ఆర్. సుజాత అధ్యక్షతన కీసర మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశం మొదలవుతున్న సమయంలో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీలకు చెందిన రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్,నవనీత, సత్తిరెడ్డి, బలరాం, లావణ్య, శ్రీహరి, భాస్కర్ గౌడ్‌లు అంత కలిసి సమావేశం ఎదుట బైఠాయించారు. బైఠాయించిన ఆనంతరం గత 18 నెలలుగా ఎంపీటీసీలకు రావాల్సిన నిధులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు ఖర్చు చేసి స్థానిక ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు, పంచాయతీలకు మొండి చెయ్యి చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తు కేసిఆర్ డౌన్...డౌన్ అంటూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభ అధ్యక్షతన వహిస్తున్న ఎంపీపీ సైతం టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కావడంతో ఆమెకు వ్యతిరేకంగా ఎంపీటీసీలు డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగారం సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి కల్పించుకొని ప్రభుత్వం ఎంపీటీసీలకు వేతనాలు చెల్లిస్తుంది కదా! ప్రభుత్వంపై కొంత సానుకూలతతో సమావేశం జరగనివ్వండి అంటూ అనగానే ఎంపీటీసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వేతనాలు తీసుకొండి అంటూ ప్రజలు మమ్మల్ని ఎన్నికల్లో గెలిపించలేదని.. గ్రామాల్లో సమస్యల పరిష్కారించేందుకే ఓట్లు వేసి గెలిపించారని ఎంపీటీసీలు సర్పంచ్ చంద్రారెడ్డికి బదులు సమాధానం చెప్పారు. తోటి ఎంపీటీసీలు,సహ జెడ్పీటీసీ కూడా మాతో కలిసి పోరాడి తమ ఆత్మగౌరవం చాటాలని ఎంపీటీసీలు ఈ సందర్భంగా కోరుతూ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. ఆనంతరం కోరం ఉండటంతో అధికారులు సమావేశాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ శాఖకు సంబంధించినవివరాలు సభకు తెలియజేశారు.



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఎంపీటీసీలు

● మీడియాకు సమాచారం నిల్

మూడు నెలలకు ఒక్కసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశానికి మీడియా మిత్రులను పిలిచే అధికారులు, ప్రజాప్రతినిధులు కరువయ్యారు. మండల పరిషత్ వ్యవస్థ ఏర్పాట్లు జరిగాక ఇప్పటీ వరకు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రతి సమావేశానికి, ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచారం అందించే అధికారులు, ప్రజాప్రతినిధులు మండల పరిషత్‌లో జరిగే సమావేశాలల్లో, కార్యక్రమాలల్లో ఎంపీటీసీలు ఎక్కడ తమను నీలదీస్తారోననే, నీలదీసిన విషయాన్ని ఎక్కడ పత్రిక, మీడియా మిత్రులు బయటకు చెబుతారోనని కొన్ని విషయాలు పత్రిక,మీడియా మిత్రులకు తెలియజేయాడానికి ఎంపీడీవో వినయ్‌కూమార్, ఎంపీపీ ఆర్. సుజాత సుముఖత చూపడం లేదు.

చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయం పరిశీలన


ఎక్సైజ్ సూపర్‌డెంట్ జనార్ధన్‌రెడ్డి

చేవెళ్ల రూరల్ : గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎక్సైజ్ సూపర్‌డెంట్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. గురువారం చేవెళ్ల ఎక్సైజ్ కార్యాలయంను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్కడైనా సార, గుడుంబా అమ్మితే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో చేవెళ్ల సీఐ. రాకేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

'గ్రామజ్యోతి ప్రణాళిక సిద్ధం చేయాలి'


సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: గ్రామాల సమగ్రాభివృద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గ్రామజ్యోతి ప్రణాళిక అమలుకు నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిదంగా ఉందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తమ సీల్దార్లు, ఎంపీడీవోలు, ఉపాధి హామీ , హౌజింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామజ్యోతి ప్రణాళికలో పేర్కొన్న మేరకు 20 కోట్ల నిధుల మేరకు అభివృద్ధి పనులకు అంచనాలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి అన్ని గ్రామాల్లో స్మశాన వాటికలకు, డంపింగ్ యార్డులకు వెంటనే స్థలాలు గుర్తించాలని సూచించారు. మూడెకరాలకుపైగా ఉన్న స్మశాన వాటికలను మొదటి దశలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అవసరమున్నచోట కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, డ్వాక్రా భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దళిత బస్తీల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వనున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో 1400 డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థలాల ఎంపిక కొలిక్కి వచ్చిందని త్వరలోనే పనులు మొదలు పెట్టాలని ఆధికారులకు సూచించారు. పాఠశాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు నిర్మించన్నుట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఉపాది హామీ పథకం ఏపీడీ వెంకట్రాంరెడ్డి, హౌజింగ్ పీడీ బలరాం, తహసీల్దార్లు వెంకట్‌రెడ్డి ,సుచరిత, విజయ, ఎంపీడీవోలు అనిల్‌కుమార్, ఉష, నాగమణి, పాల్గొన్నారు.

'పార్లమెంట్ సమావేశాల్లో..

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని, మ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్. సత్యం మాదిగ అన్నారు. గురువారం జిల్లా కలెక్టకేట్ ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితులకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ చేయడం అనివార్యమని చెప్పారు. ఎమ్మార్పీఎస్ గత 23 సంవత్సరాలుగా దళితులందరికి సమన్యాయం జరగాలని ధర్నాలు, పాదయాత్రలు, నిరహార దీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. వర్గీకరణకై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిందని చెప్పారు. ఇప్పటి వరకు అన్ని పార్టీలతో అఖిలపక్షం బృందాన్ని ముఖ్యమంత్రి నాయకత్వంలో కేంద్రప్రభుత్వపై ఒత్తిడి తేవాలని ప్రధాన మంత్రిని కలవాలని డిమాండ్ చేస్తూ గత నెల 20నుంచి ఈనెల 7 వరకు నిరహార దీక్షలు చేయటం జరిగిందని చెప్పారు. ఈనెల 8న అన్ని మండలాల్లో ధర్నాలు నిర్వహించి స్థానిక తహసీల్దారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు చెప్పారు.

పిల్లల్లో బలహీనత

- 6 నెలల నుంచి 6ఏళ్లలోపు పిల్లలపై అధ్యయనం
- 61.43శాతం మంది తక్కువ బరువు
- పౌష్టికాహారలోపమే ప్రధాన కారణం
- 20.85శాతం పిల్లల్లో అతి బలహీనత
- చేవెళ్ల పరిధిలో 68.63శాతం పిల్లలకు ..
- ఇబ్రహీంపట్నంలో పిల్లల ఆరోగ్యం భేష్

(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి) జిల్లాలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. పౌష్టికాహారం, ఇతర ఆరోగ్య కారణాల వల్ల జిల్లాలో సగం మందికిపైగా పిల్లలు బలహీనంగా ఉన్నట్లు అధ్యాయనంలో తేలింది. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసుగల పిల్లల బరువును ఇటీవల పరిశీలించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు రకాల కారణాల వల్ల సాధారణం కంటే 61.43శాతం మంది పిల్లలు బరువు తక్కువగా ఉన్నట్లు తేలింది. పౌష్టికాహారమే కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలతో అనేక మంది పిల్లలు బరువు తగ్గుతున్నట్లు తెలిసింది. మాత, శిశు సంరక్షణ కోసం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్) ద్వారా జిల్లాలోని 27 మండలాల్లో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద మొత్తం 1600 అంగన్‌వాడీ కేంద్రాలు జిల్లాలో పనిచేస్తున్నాయి. ఇందులో 1368 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు కాగా 232 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, గర్భిణులకు, పాలిచ్చు తల్లులకు అనుబంధ పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు. రేఫరల్ సర్వీసులు. ఆహార ఆరోగ్య విద్య సేవలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా చిన్న పిల్లల ఆరోగ్యం పర్యవేక్షణకు ప్రతి నెలా వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా తరుచూ పిల్లల బరువును తూచి వారి పెరుగుదల పర్యవేక్షిస్తారు. పిల్లలకు పోషణ సలహాలు ఇవ్వడం, టీకాలు ఇవ్వడం చేస్తారు. ఇటీవల అధికారులు జిల్లా వ్యాప్తంగా ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు ఉన్న 1,44,046 మంది పిల్లలకు సంబంధించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి బరువు పరిశీలించారు. వీరిలో కేవలం 38.57శాతం మంది మాత్రమే సాధారణ, అంత కంటే ఎక్కువ బరువు ఉన్నట్లు తేలింది. ఇందులో బాలురు 37.12శాతం సాధారణ బరువు ఉండగా 40.07శాతం బాలికలు సాధారణ బరువు ఉన్నారు. అలాగే సాధారణం కంటే కొంచెం తక్కువగా 16.58శాతం మంది పిల్లలు ఉన్నారు. ఇందులో బాలురు 17.31శాతం , బాలికలు 15.82శాతం తక్కువ ఉన్నారు. ఇక అతి తక్కువ బరువు ఉన్న పిల్లలు 20.85శాతం మంది ఉన్నారు. ఇందులో 23.08శాతం బాలురు. 23.97శాతం బాలికలు ఉన్నారు. మొత్తం మీద పౌష్టికాహారలోపం వల్ల సాధారణం కంటే 61.43 శాతంమంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది. అలాగే పౌష్టికాహారం లోపం కారణంగా కాకుండా ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా బలహీనంగా ఉన్నావారు 24శాతం మంది ఉన్నారు. ఇందులో 22.49శాతం బాలురు. 25.57శాతం బాలికలు ఉన్నారు.

చేవెళ్లలో అతి తక్కువ

జిల్లాలోని ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో సర్వేనిర్వహించగా ఇందులో చేవెళ్ల ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితులు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 18,255 మంది పిల్లలు ఉండగా ఇందులో కేవలం 8.6శాతం మంది పిల్లలు మాత్రమే సాధారణ బరువు ఉన్నట్లు తేలింది. సాధారణ బరువు కంటే కొద్దిగా తక్కువగా 10.25శాతం మంది పిల్లలు ఉన్నారు. మిగతా వారంతా కూడా బలహీనంగా ఉన్నారు. ఇక్కడ అత్యధికంగా 68.63శాతం మంది పిల్లలు అతి తక్కువ బరువు ఉన్నట్లు తేలింది.

దాదాపు వీరంతా బాలికలే కావడం గమనార్హం. ఇక ఆమన్‌గల్లు ప్రాజెక్టు పరిధిలో ఆరోగ్యపరమైన కారణాలతో సుమారు 48.26శాతం మంది పిల్లలు బలహీనతగా ఉన్నారు. అంటే . దాదాపు సగం మంది పిల్లలు పౌష్టికాహారం కాకుండా ఆరోగ్యపరమైన సమస్యలు అంటే వ్యాధులు, రోగాల కారణంగా అతి బలహీనంగా ఉన్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉంటే ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో పిల్లల ఆరోగ్య పరిస్థితి బాగున్నట్లు తేలింది. ఇక్కడ 63.39శాతం మంది పిల్లలు సాధారణ బరువు ఉన్నారు. సాధారణ కంటే కొంచెంత తక్కువగా 19.29శాతం మంది ఉన్నారు. కేవలం 6.17శాతం మంది పిల్లలు మాత్రమే అతి బలహీనంగా ఉన్నారు.

16 నుంచి మేడ్చల్ స్కూల్ గేమ్స్

46 క్రీడాంశాల్లో పోటీలు ● అండర్ 14, 17 పిల్లలకు అవకాశం ● నెల రోజుల పాటు క్రీడలు

(రంగారెడ్డి అర్బన్) : ఈనెల 16వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ స్టేడియాల్లో 46 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ సీకే సత్యనారాయణ తెలిపారు. దీనికి సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు వివరించారు. అండర్-14, 17 సంవత్సరాల బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం 9 గంటలకు పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. వివరాల కోసం 9505770867 సంప్రదించాలని కోరారు.

తేది	క్రీడాంశం	వేదిక
ఆగస్టు 16	జూడో, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్,	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 17	హ్యాండ్‌బాల్,	ఎన్ఎస్ఎస్‌కే హైస్కూల్, ఫిరోజ్‌గూడ
ఆగస్టు 17	టెన్నిస్‌కాయిట్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 18	సైక్లింగ్‌రగ్బీ	సంఘీస్కూల్స్, సంఘీనగర్
ఆగస్టు 18	రగ్బీ	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 19	రైఫిల్ షూటింగ్,	జీఎఫ్‌జి ట్రైనింగ్ సెంటర్, తిర్మలగిరి
ఆగస్టు 19	స్క్వాష్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 21	కిక్‌బాక్సింగ్, రోప్‌స్కిప్పింగ్, కరాటే	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 21	యోగా	సిద్దార్థ పబ్లిక్‌స్కూల్, బోడుప్పల్
ఆగస్టు 22	బాక్సింగ్, స్కై మారల్ ఆర్ట్స్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 22	వెయిట్ లిఫ్టింగ్	లాలాగూడ గ్రౌండ్స్, లాలపేట
ఆగస్టు 23	చెస్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ
ఆగస్టు 23	నెట్‌బాల్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శామీర్‌పేట
ఆగస్టు 23	టెన్నిస్ వాలీబాల్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ
ఆగస్టు 24	టగ్-ఆప్-వార్, సాఫ్ట్ టెన్నిస్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 26	సిల్‌బామ్, జీత్‌కున్‌డో, టైక్వాండో	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 28	క్యారమ్స్, టెన్నిస్ బాల్ క్రికెట్, టగ్జమార్షల్‌ఆర్ట్స్	సరూర్‌నగర్ స్టేడియం
ఆగస్టు 28	బాస్కెట్‌బాల్	సిల్వర్ వోక్స్ స్కూల్, బాచుపల్లి
ఆగస్టు 29	లాన్‌టెన్నీస్	డీఆర్ఎస్ గ్రౌండ్, థామస్ స్కూల్, నేరేడ్‌మెట్
ఆగస్టు 29	త్రోబాల్	జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, కుషాయిగూడ
ఆగస్టు 30	ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, ఫెన్సింగ్, పుట్‌బాల్,	సేపక్ టక్ర తెలంగాణ స్పోర్ట్స్‌స్కూల్ హాకీంపేట్
ఆగస్టు 31	హాకీ	ప్రబోదనంద హైస్కూల్, ఘట్‌కేసర్
సెప్టెంబర్ 1	బీచ్‌వాలీబాల్, టంగ్‌సూ-డో, టేక్వింగ్ట్	జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుషాయిగూడ
సెప్టెంబర్ 6	కుస్తీపోటీలు	గచ్చిబౌలి స్టేడియం
సెప్టెంబర్ 7	సాఫ్స్‌బాల్, బేస్‌బాల్	ప్రభుత్వ పాఠశాల మౌలాలి

సమస్యలు పరిష్కరించాలని

టాటా సంస్థల ఎదుట ధర్నా

ఆదిభట్ల: రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల టాటా సంస్థలలో పని చేసే ఉద్యోగులు గురువారం విధులను బహిష్కరించి సంస్థ ముందు ధర్నాకు దిగారు. వివరాలలోకి ఇబ్రహీంపట్నం మండలం ఆదిభటలోని టాటా సంస్థలైన అడ్వాన్స్ సిస్టం టాటా లాకిన్ మాటిన్ టాటా ఏ రో స్పేస్ సంస్థలలో పని చేస్తూన్న ఉద్యోగులకు పని గంటలు అధికంగా చేయిస్తూ సరైన జీతం ఇవ్వటం లేదని యాజమాన్యం అనేక రకాలుగా వేధింపులకు గురిచేస్తుందని వివిధ విభాగాలలో పనిచేస్తూన్న దాదాపుగా ఐదోందల మంది ఉద్యోగులు టాటా ఏ రో స్పేస్ సంస్థ ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.కారిత్మకులపై వేదింపులు చేస్తూన్న యాజమాన్యం తీరును నల్ల జండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం తమ డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రాజ్ కుమార్,సదానంద్,అనీల్ కుమార్,చేతన్ తదితరులు పాల్గోన్నారు. కాగా టాటా సంస్థ ముందు మందల సంఖ్యలో ఉద్యోగులు ఒక్క సారిగా ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఆదిభట్ల సర్కిల్ ఇన్సిపెక్టర్ గోవింద రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మోహరించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన కార్మీకులు డిమాండు పరిస్కరించే వరకు విధుల్లోకి చేరేది లేదని తెలిపారు.

అంకుశాపూర్‌లో భూ రికార్డుల పరిశీలన

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని అంకుశాపూర్‌లో రెవెన్యూ అధికారులు ఇంటింటికి సర్వే నిర్వహించారు. భూమి వివరాలు సక్రమంగా లేని వారు రికార్డులను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎక్కువగా భూములు అమ్మకాలు జరిపిన వారి పేర్లు తొలగించకుండా వారి పేర్లపైనే రికార్డులు రావడం, వారసత్వ మార్పిడి చేయకపోవడం, పాసుపుస్తకాలలో తప్పులు రావడం వంటి అంశాలపై ఫిర్యాదులు వచ్చినట్లు వీఆర్‌వో వెంకటస్వామి తెలిపారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

లాఠీచార్జిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

ఘట్‌కేసర్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీచార్జి చేసి అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ గురువారం మండలంలో కళాశాలలను మూసివేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులు కళాశాలలను మూసివేసి ఘట్‌కేసర్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్ల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల్ని విస్మరిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ చలో కలెక్టరేట్ నిర్వహిస్తే విద్యార్థులను గొడ్డను బాదినట్లు బాది అక్రమ కేసులు బనాయించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సాయిప్రసాద్, వంశీ, కార్తీక్‌రెడ్డి, నరేందర్, సాయేష్, సుప్రీత రెడ్డి, దివ్యా, అఖిల, శిరీష పాల్గొన్నారు.

'నులిపురుగుల నివారణకు కృషి చేయాలి'


నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్యుడు సతీష్ చంద్ర

ఘట్‌కేసర్ రూరల్: నులిపురుగుల నివారణకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సతీష్ చంద్రా కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నారపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు నులిపురుగుల నివారణ కోసం కృషి చేయాలని తెలిపారు. 1 నుంచి 2 సంవత్సరాల వారికి సగం మాత్ర, 3 నుంచి 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక మాత్ర అల్బెండజోల్ మాత్రలు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ఘట్‌కేసర్ మండలంలో విద్యార్థులకు పెద్దఎత్తున నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పాటు అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

అంగన్‌వాడీల్లో

చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఘట్‌కేసర్: అంగన్‌వాడి కేంద్రాలలో చదివే చిన్నారుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని చౌదరిగూడ సర్పంచ్ నక్క వరలక్ష్మీ కోరారు. గురువారం పంచాయతిలోని మక్తా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలుగా అనుసంధానం చేస్తుందని గుర్తు చేశారు. తల్లిదండ్రులందరూ తమ చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాలలో చేర్పించడం వల్ల విద్యతో పాటు పోషకాహారం లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బైరు రమాదేవి, వార్డు సభ్యురా లు పద్మమ్మ, మాజీ వార్డు సభ్యుడు బండ్ల గూడెం నాగేష్‌గౌడ్, ఉపాధ్యాయురాలు పద్మవతి, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో జోరుగా 'హరితహారం'

- నాటిన మొక్కలకు ట్రీగార్డుల ఏర్పాటు
- ట్యాంకర్లతో నీరందిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది


కాలనీ వాసులకు మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం


ట్రీ గార్డు ఏర్పాటు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

కీసర: పసి పాపలా మొక్కలను సంరక్షిస్తే.....అమ్మలా కాపాడుతుందనే అనే నమ్మకంతో...నిర్లక్ష్యం వహించకుండా గ్రామంలో విరివిగా మొక్కలను నాటుతున్నారు. నాటిన మొక్కల సంరక్షణకు వాటికి ట్రిగార్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఇరవై రోజులుగా వర్షాలు కురవకపోవడంతో మంచినీటి ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరందిస్తు హరితహారం జోరును కొనసాగిస్తున్నారు మండల పరిధి నాగారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు. గత నెల 12న ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం మూడవ విడతలో భాగంగా మండల పరిధి మేజర్ గ్రామపంచాయతీ అయిన నాగారం పాలకవర్గ సభ్యులు, అధికారులు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో 40 వేల మొక్కలను నాటేందుకు సవాల్‌గా తీసుకున్నారు. దీని కొరకు గ్రామంలో ఉన్న వందల కాలనీలలో ప్రజలకు ముందస్తుగా మొక్కలపై పర్యావరణ పరిరక్షణపై పెద్ద ఎత్తున అవగహన కల్పించారు. దీంతో హరితహారం విజయవంతం చేయడానికి పంచాయతీ సభ్యులతో పాటు, అధికారులు, సిబ్బందికి ప్రజలు సహకరిస్తు హరితహారంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అవుతున్నారు. దీంతో పాలకులు, అధికారులు ఆయా కాలనీలకు మొక్కలను పంపిణీ చేస్తూ నియమ, నింబదనల ప్రకారం గుంతలు తీసి ఎరువులను అందిస్తు మొక్కలను నాటుతున్నారు. ఇలా ఇప్పటి వరకు గ్రామంలో 40 వేల మొక్కలను నాటడం లక్ష్యంగా ఇది వరకే 20 వేల మొక్కలను నాటి నాగారం మిగత గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. కాగా నాటిన మొక్కల సంరక్షణకు పంచాయతీ పాలక వర్గ సభ్యులు ప్రతి ఇంటి నెంబర్‌కు 200 రూపాయాలు వసూళ్ల చేసి ట్రిగార్డులు సమకూర్చాలని తీర్మానం చేశారు. దీంతో కొంత మంది గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రిగార్డుల కొరకు విరాళలు అందజేశారు. కాగా గ్రామస్థులకు ఆదర్శంగా నిలవాలని గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ కొకుట్ల చంద్రారెడ్డి ట్రిగార్డుల కొరకు లక్ష రూపాయాలు అందజేశాడు. ఆయనను ఆదర్శంగా తీసుకొని గ్రామస్థుడు ప్రసాద్ తివారి 21 వేలు, గ్రామ పంచాయతీ సభ్యుడు చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్ 5 వేల రూపాయాలు అందజేశారు. దీంతో గ్రామంలో నాటిన ప్రతి మొక్కకు ట్రిగార్డు ఏర్పాటు చేసి మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. ఇరవై రోజులుగా వర్షాలు కురవకపోవడంతో నాటిన మొక్కలు ఎక్కడ ఎండిపోకుండా మంచినీటి ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరందించి వాటి సంరక్షణకు పాటుపడుతున్నారు. నాగారంను ఆదర్శంగా తీసుకొని మండలంలోని మిగత గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు హరితహారం విజయవంతం చేయడానికి కృషి చేయాలని మండల స్థాయి అధికారులు తెలియజేస్తున్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి



వాతవరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పథకంలో భాగస్వాములు కావాలి. గ్రామంలోని ఆయా కాలనీలలో ఇంటింటికి పండ్ల మొక్కలు, ఔషద మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా మొక్కల సంరక్షణకు ట్రిగార్డుల ఏర్పాటుకు దాతలు సహకరించాలని కోరుతున్నాం.

- నాగారం సర్పంచ్ కొకుట్ల చంద్రారెడ్డి

నాటిన మొక్కలను సంరక్షించాలి



నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. నాటిన ప్రతి మొక్కకు ట్రిగార్డులు ఏర్పాటు చేస్తున్నాం. మొక్కల ఎదుగుదలకు పాదుకలు తీసి, తగిన ఎరువు అందించి మొక్కలను నాటాం. కాగా ఇప్పటికే గ్రామంలో 20వేల మొక్కలను నాటడం జరిగింది, మిగత 20 వేల మొక్కలను నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

- పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి

క్రైస్తవుల శ్మశాన వాటికకు

స్థలం కేటాయింపును రద్దు చేయాలని వినతి

ఘట్‌కేసర్ రూరల్: క్రైస్తవుల శ్మశాన వాటిక కోసం కేటాయించిన 5 ఏకరాల స్థలం రద్దు చేయాలని కోరుతూ మాదారంకు చెందిన దళిత రైతులు గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 195లో 15 ఏకరాల భూమిని దళిత రైతులకు పట్టాలు ఇచ్చిందని, అప్పటి నుంచి కొద్ది రోజులు వ్యవసాయం చేసినట్లు తెలిపారు. 195 సర్వే నెంబర్లో దళితులకు సంబంధించిన శ్మశాన వాటిక ఉందని, గ్రామపంచాయతి స్నానాల గదులను నిర్మించినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. మాకు ఏలాంటి సమాచారం లేకుండా ఘట్‌కేసర్ మండలంకు చెందిన క్రైస్తవుల శ్మశానవాటిక కోసం 5 ఏకరాల స్థలంను కేటాయించనట్లు తెలిపారు. క్రైస్తవులకు మంజూరీ చేసిన దళితల భూమిని మాకే అందేవిధంగా చూడాలని జిల్లా జాయింట్‌కలెక్టర్‌ను కోరారు. ఎంపీటీసీ సభ్యుడు కరుణాకర్, బద్దం నర్సింహారెడ్డి, జంగయ్య, మహేష్, రవికుమార్, నర్సింహ్మ, మైసయ్య, మల్లయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

చెల్లాచెదురుగా 'హరితహారం' మొక్కలు

ఘట్‌కేసర్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని అధికారులు సక్రమంగా పట్టించుకోకపోవడంతో మొక్కలు ఎక్కడపడితే అక్కడ మిగిలిపోయి ఎండిపోతున్నాయి. ఇటీవల మండలానికి వచ్చిన పంచాయితీరాజ్‌శాఖ మంత్రి హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన విషయం తెలిసిందే. ఒకే రోజు కొర్రెముల, చౌదరిగూడ, నారపల్లి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా పెద్దఎత్తున మొక్కల్ని తీసుకొచ్చారు. మంత్రి పర్యటన అనంతరం మిగిలిపోయిన మొక్కల్ని అధికారులు పట్టించుకోకపోవడంతో ఎండిపోతున్నాయి. కొర్రెముల పంచాయతీలోని సిద్ధార్థ కళాశాలకు వెళ్లేదారిలో మొక్కలు పెద్ద ఎత్తున చెల్లాచెదురుగా పడిఉన్నాయి.

రోజుల తరబడి పట్టించుకోకపోవడంతో మొక్కల అడుగు బాగంలో ఉండే కవర్లు చిరిగిపోయి మొక్కలు ఎండిపోతుండగా కొన్ని మొక్కలు అలాగే పెరుగుతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రజాధనం వెచ్చించి పెంచి పెద్ద చేసిన మొక్కల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


వరద నీటిలోనే వరి పైర్లు

ఘట్‌కేసర్: రెండు రోజులుగా కురుసిన వర్షాలకు మూసీ పరివాహక గ్రామమైన కొర్రెములలో వరిపైర్లు నీట మునిగాయి. కొర్రెముల రెవెన్యూలోని వరి పొలాలలో గురువారం ఉదయం వరకు వరద నీరు ప్రవహిస్తునే ఉంది. నాట్లు వేసి 20 రోజులు కావస్తుండటంతో ఇప్పుడిప్పుడే నాటుకోని పచ్చబడుతున్న పైర్లను వరదనీరు ముంచేత్తింది. వర్షపు నీటికి మూసీ వరదనీరు తోడుకావడంతో ఎక్కడ పోలాలలో మోకాలు లోతు నీరు కనిపించింది. పలుచోట్ల చేన్లు కనిపించ నంతగా వరదనీరు ప్రవహించింది. వరద నీటిలో గుర్రపుడెక్కాకు పెద్ద ఎత్తున కొట్టుకొచ్చి పొలాలలో నిలిచిపోయింది. దీంతో రైతులు ఉదయం కాలువలన్ని శుభ్రం చేసి పొలాలలోని గట్లను తొలగించి మూసీ కాలువలోకి మళ్లించి చేన్లను కాపాడుకున్నారు. వరిపోలాలలో నిలిచిపోయిన గుర్రపుడెక్కాను తొలగించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఎప్పుడులేనంతగా వరదనీరు వచ్చి పోలాలను ముంచేత్తిందని రైతులు వివరించారు. గతంలో పైర్లు పెద్దగా అయ్యాక వరద లు వచ్చేవని, ప్రస్తుతం 20 రోజుల వయస్సు ఉన్న వరిపైర్లపైనే వరద ప్రభావం పడటంతో చేన్లు చాల చోట్ల పాడైయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చినపుడు నారాయణరావు చానెల్ నుంచి వచ్చే మూసీ నీటిని తగ్గించాలని రైతులు కోరుతున్నారు.


గుర్రపు డెక్కాను తొలగిస్తున్న రైతు



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం





తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

మోదం.. ఖేదం

● రైతులకు షాపంగా మారుతున్న రైతుబజార్లు ● అక్కడ వ్యాపారులదే హవా..
● అన్నదాతలకే చోటు లేని వైనం ● ఇదీ.. జిల్లా కేంద్రంలోని రైతుబజార్ దుస్థితి

కాంగ్రెస్ హయాంలో వికారాబాద్‌లో రైతు మార్కెట్ నిర్మాణం చేపట్టింది. కాని ప్రారంభానికి నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభించినప్పటికీ వ్యాపారులు రాజ్యమేలుతున్నారు. రైతులకు చోటు లేకుండా ఆక్రమించుకుని దబాయిస్తున్నారు. రైతులు చేసేదేమీ లేక రోడ్లపైనే కూరగాయలను విక్రయిస్తున్నారు. రైతు బజార్ అన్నదాతలకు శాపంగా.. వ్యాపారులకు వరంగా మారింది.

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలో రైతులు రోడ్లపై కూరగాయలు అమ్ముకోవడంతో 2013 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రైతు బజార్ నిర్మాణాన్ని చేపట్టింది. రైతు బజార్ నిర్మాణం పూర్తి అయినప్పటికి రాజకీయ కారణాలు మూలంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బజార్‌ను ప్రారంభించలేదు. ఆ తరువాత ప్రభుత్వం, రాష్ట్రం మారిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2015లో రైతు బజార్‌ను ప్రారంభించారు. రైతు బజార్‌ను ప్రారంభించినప్పటికి అధికారుల పర్యవేక్షణ చిత్త శుద్ధి లోపించడంతో రైతులు రైతు బజార్‌కు రాకుం డా పట్టణంలోని శుభాష్ నగర్‌లో రోడ్లపై అమ్ముకునేందుకు మొగ్గు చూపారు. అప్పట్లో వికారాబాద్ లో రైతు బజార్ ప్రారంభం అయినట్లు తెలియ పోవడంతో కోనుగోలు దారులు రైతు బజార్‌కు రాలేదు. మూడు సార్లు రైతు బజార్ మూత పడిన తరువాత అప్పటి సబ్‌కలెక్టర్ అళహ వర్షిణి ప్రత్యేక చొరవతో రోడ్లపై కూరగాయలు అమ్ముతున్న రైతులను బలవంతంగా రైతు బజార్‌కు తరలించారు. రైతులతో పాటు రోడ్లపై వ్యాపారులు కూరగాయలు అమ్మకాలు జరపకుండా ఉండేందుకు రైతుబజార్‌లో తాత్కాలికంగా వ్యాపారులు కూరగాయలు అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. ఇదే అదునుగా వ్యాపారులు అక్కడ పాతుకు పోయారు. ఏడాది పాటు వ్యాపారులు రైతుబజార్‌లో వ్యాపారం చేస్తూ వచ్చారు. రైతులు వ్యాపారుల కంటే తక్కువ దరకు కూరగాయలు అమ్మితే వారిపై వ్యాపారులు దాడులు చేసేవారు. దీంతో పరిస్థితిని చక్కబెట్టేందుకు మార్కెట్ కమిటీ నాలుగు నెలల క్రితం ఓ నిర్ణయం తీసుకుంది. రైతు బజార్ పక్క నే ఉన్న ఖాలీ స్థలంలో వ్యాపారులకు కమర్షియల్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు వ్యాపారులు కమర్షియల్ మార్కెట్‌లోకి తరలి వెళ్లారు. రైతు బజార్‌లో రైతులు అమ్మే కూరగాయలు చవకగా, తాజాగా ఉంటాయన్న అభిప్రాయంతో రైతు బజార్‌లో మాత్రమే కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో కూరగాయల వ్యాపారుల వ్యాపారం అంతంత మాత్రంగానే ఉండటంతో మళ్లీ రైతు బజార్‌లోనే వ్యాపారులు కూరగాయలు అమ్మడం ప్రారంభించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. ప్రస్తుతం వ్యాపారుల కంటే రైతులు ఒక్కరూపాయి తక్కువ ధరకు అమ్మినా రైతులపై దాడులు చేస్తున్నారు.

ఎస్టేట్ అధికారి లేక ఇబ్బందులు..

ప్రతీ రైతు బజార్‌కు ఒక ఎస్టేట్ ఆఫీసర్ ఉంటాడు. వికారాబాద్ రైతు బజార్ ప్రారంబించి రెండు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఎస్టేట్ అధికారిని నియమించలేదు. దీంతో రైతు బజార్‌లో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారింది. రైతులకు తూకం వేసేందుకు కాంటలు ఇవ్వక పోవడంతో రైతులు ఇంటి నుంచి కాంటలు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకుంది. మండల తహసీల్దార్ మూడు నెలల కాలవ్యవది కలిగిన రైతు బజార్ కార్డును రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. రైతులు ఏ పంటవేశారనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో రెవెన్యు సిబ్బంది పరిశీలించి ఈ కార్డుపై నమోదు చేస్తారు. తహసీల్దార్ ఇచ్చిన రైతు బజార్ కార్డును బట్టి రైతు బజార్ ఎస్టేట్ అధికారి రైతులు తాము పండించిన కూరగాయలు విక్రయించేందుకు అనుమతి ఇస్తారు. అదే విధంగా తూకం వేసేందుకు తూకం యంత్రాలు, కాంటలు ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం వికారాబాద్ రైతు బజార్‌లో ఒక్కరి వద్ద కూడ ఈ రైతు బజార్ కార్డులు కనిపించడంలేదు. ఎస్టేట్ అధికారి లేక పోవడం మూలంగా అక్కడ ఇష్టారాజ్యంగా మారింది.



రైతు బజార్‌లో తిష్టవేసిన వ్యాపారులు

అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతు బజార్ నిర్వాహనం అస్తవ్యస్తంగా మారింది. వ్యాపారుల వద్ద నుంచి మాముల్లు దండుకుని మార్కెట్ కమిటీ పాలక వర్గం, అధికారులు పట్టించుకోవడం లేదు.

- యూత్ కాంగ్రెస్ వికారాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి

నెలాఖరులోపు ఎస్టేట్ అధికారిని నియమిస్తాం



సిబ్బంది సరిపడా లేకపోవడం ఇబ్బందిగా మారింది. రైతు బజార్ పూర్తిగా తమ ఆధినంలో ఉన్నా ఏస్టేట్ అధికారి, సూపర్ వైజర్లు లేక ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పటికే ఎస్టేట్ అధికారి, ఒక సూపర్ వైజర్‌ను నియమించేందుకు ప్రభుత్వం రిక్రూట్ మెంట్‌ను చేపట్టింది. ప్రస్తుతం నియామక ప్రక్రియ కొన సాగుతుంది.

- శ్రీనివాస్. మార్కెట్ కమిటీ సెక్రటరీ, వికారాబాద్.

తోడేస్తున్నారు..

● యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ● కబోదిలా వరిఇన అధికార యంత్రాంగం
● పర్మిట్లపేరుతో చెరువులు, వాగులను తొవ్వుతున్న ఇసుక వ్యాపారులు
● ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలల్లో కృత్రిమ ఇసుకతయారీ
● చోటా, మోటా నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న ఇసుకాసురులు



ఇసుక కోసం తీసిన గోతులు

ఆమనగల్లు: ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యమేలుతున్నారు. ఆమనగల్లు , కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా, నిర్భయంగా కొనసాగిస్తున్నారు. ఇసుకాసురుల చేతివాటంతో నిఘా నేత్రం నిద్రపోతుంది. రాత్రి, పగలనక చెరువులు, వాగులు వ్యాపారులు తోడేస్తున్నారు. కొన్నిచోట్ల చెరువులు, కుంటల నుంచి, సొంతపొలాల నుంచి మట్టిని తీసుకువచ్చి మరోచోట కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నారు. ప్రభుత్వ పనులు, పర్మిట్ల పేరుతో కొద్ది రోజు లుగా కొందరు వ్యాపారులు, కొందరు అధికారులు చేతులు కలిపి నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వందల ట్రిప్పులు ఇతర పనులకు ఇసుక తరలిస్తూ లక్షలు వెనకేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. నిర్భయంగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ఆయా మండలాల్లో సర్వత్రా విమర్షలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి, ఇళ్లలో చిన్న చిన్న మరమత్తు పనులకు సామాన్యులెవరైన ట్రాక్టర్, ఎండ్లబండ్ల ద్వారా ఇసుక తెప్పించుకుంటే అదెదో పెద్ద తప్పుగా భూతద్దంలో చూపించి తమ ప్రతాపం చూపే పోలీస్‌పవర్ ఇప్పుడు మాత్రం కబోదిలా మారింది. ఇటీవల మిషన్ భగీరథ పేరుతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ఇసుక అక్రమ రవాణకు రెక్కలొచ్చాయి. ఇసుక రవాణను అడ్డుకుంటే అభివృద్ధి ఆగిపోతుందని తామే చూసి చూడనట్లు వ్యవహరించాల్సి వస్తుందని చేయితడుస్తున్న కొందరు అధికారులు తమ తప్పి దాన్ని కప్పిపుచ్చుకునే కొత్త నాటకానికి తెరలేపారు. ఇసుక అక్రమ రవాణలో కొందరు చోటమోట నాయకులకు కూడ సంబందాలు ఉం డడంతో ఎవరైన అక్రమ రవాణ గురించి అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నోటి దురుసుతో బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కొన్ని గ్రామాలలో ఇసుక కోసం తీసిన గోతులు బావులను తలపిస్తున్నాయి.

కృత్రిమ ఇసుక తయారీ

కొందరు ఇసుకా సురులు పొలాల్లో లారీల కొద్ది మట్టిని తీసుకువచ్చి మో టార్ల ద్వారా కృత్రిమ ఇసుక తయారు చేస్తూ పట్టణాలు, గ్రామాలకు తరలించి ట్రాక్టర్ ఇసుక 4 నుంచి 6వేలు, టిప్పర్‌కు 8 నుంచి 14 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లిలో పెద్ద ఎత్తున ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళలలో గుట్టు చప్పుడు కాకుండా ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు తరలిస్తున్నారు. పలువురు రైతుల పొలాల్లో ఇసుక మేటలు ఉన్నాయి. దీనికి రైతులకు కొంత మేర డబ్బు ఇచ్చి చివరకు ఎక్స్‌కావేటర్ల ద్వారా కూడా ఇసుక తోడేస్తున్నారు. శెట్టిపల్లి, కోనాపూర్, మేడిగడ్డ, శంకర్‌కొండ, రాంనుంతల, విఠాయిపల్లి తదితర ప్రాంతాలలో కూడ కృత్రిమ ఇసుక తయారవుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. గౌరారం, శెట్టిపల్లి, సీతారంనగర్ తండాలకు చెందిన ముగ్గురు వ్యాపారులు అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలతో ఇసుక వ్యాపారులు మాఫీయాను తలపించే రీతిలో సాగిస్తున్నారు. అప్పుడప్పుడు ఎవరైన ఫిర్యాదులు చేస్తే పట్టుకుంటున్న అధికారులు ఆతర్వాత వాటికి పర్మిట్లు ఉన్నాయని వది లేస్తుండడం గమనార్హం. కడ్తాల మండలం మైసి గండి తండాలు, గోవిందాయిపల్లి, ముద్వి న్, మద్రిపల్లి, రావిచేడ్, వాస్ దేవ్‌పూర్, బాలాజీనగర్ తండా, చరికొండ, అన్మాస్‌పల్లి, తలకొండపల్లి మండలం పడకల్, రామ కృష్ణాపూర్, చీపు నుంతల, చుక్కాపూర్, యెడవల్లి, మాడ్గుల మండలం ఆర్కపల్లి, సుద్దపల్లి, కలకొండ, దిల్‌వార్‌కాన్‌పల్లి, అవురుపల్లి, ఇర్విన్, అప్పారెడ్డిపల్లి, నల్లచెరువు, అన్నె బోయిన్‌పల్లి తదితర గ్రామాల నుంచి కూడ ఇసుక అక్రమ రవాణ తరుచూ సాగుతుందన్న ఆరోపణాలున్నాయి. వెల్దండ మండలం అజిలాపూర్, అంతిరెడ్డిపల్లి నుంచి కూడ ఆమనగల్లుకు ఇసుక అక్రమ రవాణ యథేచ్ఛగా సాగుతుంది. అసలే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటి రైతులు సాగుకు దూరమ వుతున్నారు. తాగునీటికి కూడ తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణ, తోడకంతో నీరు పాతాళానికి పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేర పరిశోధన విషయంలో పకడ్బందీగా వ్యవహరించే సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషన రేట్లకు ఓ గొప్ప పేరుంది. కాగా జిల్లాల పునర్విభజనలో భాగంగా మహ బూబ్‌నగర్ నుంచి రంగారెడ్డిలో కలిసిన ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల లో ఇసుక రవాణకు బ్రేకు పడు తుందని భావించిన అందుకు విరుద్దంగా నాటి పాలమూరు జిల్లా కంటే నేడు ఎక్కువగా సాగుతుండడం విమర్శలకు తావిస్తుంది.

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

